

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 148 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 25, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగలూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# ఉగ్రవాదులపై ఉక్కుపాదం



పాకిస్తాన్ తీరుపట్ల బగ్గుమంటున్న ప్రపంచ దేశాలు

అమాయకుల ప్రాణాలను బలిగోన్న నరహంతక ఉగ్రవాదులు

48 గంటల్లో భారత్ ఖాళీ చేసి వెళ్లిపొండని హుకుం జారీ చేసిన కేంద్రం

ఉగ్రవాదాన్ని పాతాళ లోకానికి తొక్కి వేస్తాం.. పీఎం మోడీ

దెబ్బకు ప్రతి దెబ్బ తరాలు గుర్తుండిపోయేలా చేసి చూపిస్తాం

ఉగ్రవాదాన్ని ఊచకోత కోయడమే తరువాయి

ఉగ్రవాదంపై పోరుకు భారతదేశంలోని అన్ని పార్టీల సంపూర్ణ మద్దతు

ముక్తకంఠంతో యుద్దానికి సిద్ధమవుతున్న భారత ఆర్మీ సైన్యం

ముస్లిం సమాజమా నల్ల బ్యాడ్జీలు ధరించి నమాజ్ చేయండి : ఎంపీ ఓవైసీ : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

భారత సరిహద్దులోని జమ్మూకాశ్మీర్ టూరిస్ట్ ప్రాంతమైన పహాల్గం ప్రాంతంలో ఉగ్రవాదుల చేతిలో అత్యంత కిరాతకంగా హతులైన 28 మంది భారతీయుల కుటుంబాలకు జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదంపై తీసుకోబోయే కఠిన చర్యలు ఉగ్రవాద సమూహానికి 10 తరాలు కోలుకోలేని దెబ్బల ఉండబోతుందని గర్వంగా చెప్పారు.చెత్త వెధవల్లారా టూరిస్టు ప్రాంతంలో సామాన్య ప్రజలను హతమార్చడం ఎంతటి ఘోరానికి పాల్పడ్డారురా అంటూ తీవ్రంగా హెచ్చరించారు.దేశంలోపల ఎన్ని రాజకీయ విభేదాలతో కూడిన పరిస్థితులు ఉన్నప్పటికీ ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో దేశంలోని అన్ని పార్టీలు ఐక్యమత్యంతో ముందుకు వచ్చి ఏకకంఠంతో యుద్ధప్రాతిపాదికన తిరుగుబాటు యుద్ధాన్ని ప్రకటిస్తుండడం భారతదేశ ఐక్యత గొప్పతనానికి నిదర్శనం అన్నారు. విమర్శలకు తావివ్వకుండా చనిపోయిన కుటుంబాలకు కనీసం మేలు చేకూర్చబడే విధంగా ఉగ్రవాదులను ఊచకోత కోయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.కొండల్లో, గుట్టల్లో రహస్యంగా దాక్కున్న ఉగ్రవాదులను దేశం సరిహద్దులు దాటక ముందుకే భారతదేశం గర్వించే విధంగా కిరాతకంగా హతం చేయాలన్నారు.యుద్ధానికి సన్నద్ధమవుతున్న భారత రక్షణ బలగాలకు దేశంలోని పత్రిక ,ఎలక్ట్రానిక్ మీడియాలో సంపూర్ణంగా మద్దతుగా నిలవాలని కోరారు.26 మంది భారతీయులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను చిత్రహింసలు పెట్టి చిత్రవధకు గురిచేసి హతమార్చాలన్నారు. ప్రపంచమంతా ఒక్కసారిగా దేశం వైపు చూస్తుండగా ఉగ్రవాదులను హతమార్చబోయేది భారతదేశంలో

- మిగతా 2లో..



## రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్‌ల భేటీ

కాశ్మీర్ దాగి ఘటన పరిణామాలపై చర్చ

రెడ్ ఫైల్‌తో వెళ్లడంపై సర్వత్రా ఆసక్తి

**న్యూఢిల్లీ,ఏప్రిల్24(జై భీమ్ న్యూస్):**

కాశ్మీర్ ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో అమిత్ షా, విదేశాంగ మంత్రి జై శంకర్‌లు రాష్ట్రపతిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సర్వ సైన్యాధ్యక్షుడు అయిన రాష్ట్రపతిని కలవడంతో ఏదో పెద్దగా జరగబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, ఈ సమావేశానికి వెళ్లిన ఇద్దరు మంత్రులు, రాష్ట్రపతి ముందు 'రెడ్ ఫైల్' ఉంచారు. ఇప్పుడు ఈ రెడ్ ఫైల్ హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఏముందనే విషయం ఆసక్తిగా మారింది. పాకిస్తాన్‌పై ఏదైనా సైనిక చర్య ఉంటుందా..? మరేదైనా చర్య తీసుకుంటారా..? అని అంతా ఎదురుచూస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం.. పాక్‌తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, పాక్ జాతీయులకు అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు- తాజాగా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్ సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసివేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ కావడం కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడి ఘటనకు సంబంధించి పలు అంశాలను ఆమెకు వివరించినట్లు- సమాచారం. ఈ భేటీకి సంబంధించిన ఫొటోను రాష్ట్రపతి తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా, కెనడాతో సహా జి20 దేశాల ఎంపిక చేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ- దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగినట్లు సమాచారం.

## పోలీస్ శాఖకు సిఎం రేవంత్ అభినందనలు



**హైదరాబాద్,ఏప్రిల్24(జై భీమ్ న్యూస్):**

ఇండియా జస్టిస్ రిపోర్ట్ - 2025 లో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిఎస్ శాంతికుమారి కూడా వారిని అభినందించారు.

## పాస్టర్ హత్యలో పాపమేవరిది

పాస్టర్ ప్రవీణ్ పగడాలను హత్య సరిగ్గా నెల రోజులు గడుస్తుంది

అధికార బలుపుతో హత్యను ఆక్సిడెంట్‌గా చిత్రీకరించారు

పాస్టర్ ప్రవీణ్ పగడాల సమాధి వద్ద బారులు తీరిన క్రైస్తవ సమాజం

మేధావి మౌనం ప్రపంచానికి ప్రమాదమైతే మేధావి హత్య క్రైస్తవ సమాజానికి తీరని లోటు

ప్రాణం తీసిన పాపం ఊరికే పోదు

పాస్టర్ హత్యపై స్పందించిన ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ

పాస్టర్ హత్యపై పోరాటం చేయడానికి క్రైస్తవ సంఘాలు ఐక్యవేదికగా నిలుస్తున్నాయి

హత్య నిరూపణ అయ్యేవరకు ఎవ్వనికి భయపడాల్సిన అవసరం లేదు : డాక్టర్ బరిగెల శివ

2





## ప్రియుడితో కలిసి మొగుడికి చెక్..!

అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడని హత్య

హత్య కేసును చేదించిన షాద్ నగర్ పోలీసులు

ప్రియుడుతో కలిసి భర్తను హతమార్చి డ్రామా

షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్ సిహెచ్ రంగస్వామి

ఇద్దరు అరెస్ట్ - ఆటో, వేట కొడవలి సీజ్

రిమాండ్‌కు తరలింపు

5

## నేడు కాశ్మీర్‌కు ఆర్మీ చీఫ్

**శ్రీనగర్ న్యూఢిల్లీ,ఏప్రిల్24(జై భీమ్ న్యూస్) :**

ఇండియన్ ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం జమ్ము కశ్మీర్‌కు వెళుతున్నారు. పహల్గాంలో ఉగ్రమూకల దాడి తర్వాత శ్రీనగర్‌లో భద్రతా పరిస్థితులను స్వయంగా సమీక్షించాలని ఆయన నిర్ణయించుకున్నారు. అంతేకాదు.. భారత్ కౌంటర్ ఆపరేషన్స్‌పై సీనియర్ మిలటరీ కమాండర్లతో ఆయన చర్చించనున్నారు. ఎల్‌ఓసీ దగ్గర తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై కూడా ఆయన చర్చిస్తారు. పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన నరమేధం ఘటన తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పర్యాటకులే లక్ష్యంగా జమ్ముకాశ్మీర్‌లో టెర్రరిస్టులు తెగబడ్డారు. ఆర్మీ యూనిఫాంలో వచ్చి, మతం అడిగి మరీ కాల్పులు జరిపారు. దొరికిన వాళ్లను దొరికినట్లు- పిట్టలను కాల్చినట్లు- కాల్చి చంపేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ఉగ్రవాదులపై ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి

పాటు ప్రపంచ దేశాలు గర్వించేదిగా ఉండాలన్నారు.ఇప్పటికే పాకిస్తాన్తో దౌత్య సంబంధాలను పూర్తిగా తెగదింపులు చేసుకుంటున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించడం మంచి పరిణామం అన్నారు. అనేకసార్లు భారత ప్రభుత్వం పాకిస్తాన్ తో సామరస్య పూర్వకంగా కలిసుందామని ప్రయత్నాలు చేస్తున్నప్పటికిని కుక్క తోక వంకర అనే విధంగా చీకటి రాజకీయాలకు తెర వెనుక కుట్రలు పన్నుతూ కిరాతక ఉగ్రవాదులను తయారుచేసు కుంటున్న పాకిస్థానీయులు ఎప్పటికీ మారారు అన్నది భారతదేశం ఇప్పటికైనా గుర్తించినందుకు గర్వంగా ఉందన్నారు. సరిహద్దులను పూర్తిగా నిలిపివేస్తూ కట్టుదిట్టమైన భద్రత వలయాన్ని ఏర్పాటు చేశారన్నారు.48 గంటల్లోగా పాకిస్తానీయులు భారతదేశంలో ఖాళీ చేసి వెళ్లిపోవాలని కేంద్ర ప్రభుత్వం ముఖం జారీ చేయడం పాకిస్థానీల గుండెల్లో గుబులు పుట్టింది అన్నారు.ఖాళీ చేసి వెళ్లకపోతే పరిస్థితులు వేరేలా ఉంటాయని హెచ్చరించడం పూర్తిగా మద్దతు ఇచ్చే నిర్ణయం అన్నారు.పాకిస్తాన్ పౌరులను ఎట్టి పరిస్థితిలో ఇకపై భారతదేశానికి అనుమతించే ప్రసక్తే లేదన్నారు. పాకిస్థాన్ను కోలుకోలేని దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వం అదే కఠిన తరాన్ని ఉగ్రవాదులను హతమార్చేవరకు కొనసాగించాలన్నారు. ఉగ్రవాదుల కాల్చివేతను మొదలెట్టిన భారత్ సైన్యానికి సంపూర్ణ మద్దతును ప్రకటించారు.ప్రపంచ దేశాలలో పాకిస్థాన్కు చెందిన నరహంతకులే ఉగ్రవాదులుగా మారి పలు దేశాలపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. భారతదేశ ప్రాంతంలోని టూరిస్ట్ ప్రాంతాలను సందర్శించడానికి పలు రాష్ట్రాల్లో కెళ్ళి వస్తున్న టూరిస్టులను హతమార్చడం దేశం అంతా కన్నీరు మున్నీరు అవుతుందన్నారు. భారతదేశంలోని ముస్లిం సమాజం అంతా ఉగ్రవాదుల దాడులకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి దేశ రక్షణ కోసం మసీదులలో నమాజ్ చేయాలని ఎంపీ ఓవైసీ పిలుపునివ్వడం ఉగ్రవాదులు అణిచివేతకు సంపూర్ణ మద్దతుగా తీసుకున్న నిర్ణయం అన్నారు. సోషల్ మీడియాలో ప్రచురితమవుతున్న చనిపోబడిన కుటుంబాల దయనీయమైన స్థితిని గమనిస్తుంటే చెప్పకుండానే మనోవేదనతో కళ్ళలో నుండి కన్నీళ్లు కారుతున్నాయన్నారు. ఇంతటి భయంకరమైన కుట్రను పన్నిన ఉగ్రవాదులను మొదట పట్టుకొని అదే టూరిస్టు ప్రాంతంలోనికి తీసుకొచ్చి భారతదేశమంతా చూస్తుండగా ఎన్కౌంటర్ చేయాలన్నారు.దేశ ఐక్యతకు,దేశ భద్రతకు, భంగం వాటిల్లకుండా అత్యంత వేగంగా చర్యలు చేపడుతూ ఉగ్రవాదులపై తిరుగుబాటు దాడి ప్రకటించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపడం తధ్యమన్నారు.ఏ దేశపు ఉగ్రవాద సంస్థలైన భారతదేశం జోలికి వస్తే ఎలాంటి మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందో నేడు పహల్గం ఉగ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం తీసుకోబోయే కఠినమైన చర్యలు అలాంటి ఉగ్రవాద సంస్థలకు ప్రత్యక్ష భయాందోళనలను పుట్టించే విధంగా ఉండాలని కోరారు. మతాలకతీతంగా కులాలకు అతీతంగా రాజకీయ పార్టీలకు అతీతంగా అందరం ఏకమై ఉగ్రవాదులను ఊచ కోత కోసే వరకు ఐక్యమత్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు.

# పాస్టర్ హత్యలో పాపమేవరిది

**పాస్టర్ ప్రవీణ్ పగడాలను హత్య సరిగ్గా నెల రోజులు గడుస్తుంది**
**అధికార బలుపుతో హత్యను ఆక్సిడెంట్ గా చిత్రీకరించారు**
**పాస్టర్ ప్రవీణ్ పగడాల సమాధి వద్ద బారులు తీరిన క్రైస్తవ సమాజం**
**మేధావి మౌనం ప్రపంచానికి ప్రమాదమైతే మేధావి హత్య క్రైస్తవ సమాజానికి తీరని లోటు**
**ప్రాణం తీసిన పాపం ఊరికే పోదు**
**పాస్టర్ హత్యపై స్పందించిన ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ**
**పాస్టర్ హత్యపై పోరాటం చేయడానికి క్రైస్తవ సంఘాలు ఐక్యవేదికగా నిలుస్తున్నాయి**
**హత్య నిరూపణ అయ్యేవరకు ఎవ్వనికి భయపడాల్సిన అవసరం లేదు**
**డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అధికారంతో ఎవరినైనా మోసగించవచ్చునేమో గాని అసత్యాన్ని సత్యంగా మలిచి మనస్సాక్షిని, నమ్మిన వ్యవస్థలను ఎప్పటికీ మోసం చేయలేమని డాక్టర్ బరిగెల శివ తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య చేయబడి నెల రోజులు గడుస్తున్నప్పటికిని ఆధారాలను తారుమారు చేసి హత్యను ఆక్సిడెంట్ గా చూడ చక్కగా చిత్రీకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ,అధికార యంత్రాంగం వైద్య సమూహంతో పాటు సోషల్ మీడియా కొంతమంది చిల్లర విలువలు కక్షగట్టుకొని, పనిగట్టుకొని దుర్మార్గంగా ప్రవర్తిస్తూ ఉంటే సత్య దూరమైన అంశాలను పదేపదే చిత్రీకరిస్తూ ఎలక్ట్రానిక్ మీడియా ఆకాశమంత నిజాయితీని ప్రదర్శిస్తున్నాయన్నారు. ఒక కుటుంబంలో ఉన్నతమైన వ్యక్తి ప్రపంచ పరిజ్ఞానం సంపాదించిన మేధావిగా ఎదిగి కిరాతకంగా హత్య చేయబడితే ఆ కుటుంబం ఎంత దీనావస్థ స్థితిలోనికి నెట్టివేయబడుతుందో సభ్య సమాజం అర్థం చేసుకోవాలన్నారు. ప్రవీణ్ పగడాల సమాధి వద్ద క్రైస్తవ సమాజం ఒక్కసారిగా బారులు తీరి శాంతి కొవ్వొత్తులతో హత్య జరిగిన విధానంపై నిజ నిజాలు నిర్ధారణకు రావాలని ప్రార్థనలు చేశారన్నారు. మాజీ ఎంపీ హర్ష కుమార్ పాస్టర్ల సమూహంతో కుటుంబ సమేతంగా పాస్టర్ చనిపోబడిన స్థలంలో ప్రార్థనలు నిర్వహించడం తన పోరాటానికి మరింత బలం చేకూర్చబడే విధంగా ఉందన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి వ్యక్తిగతంగా లేఖ రాస్తూ పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంతో పున:ర్విచారణ చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని కోరడం ఏదైతే ఉందో క్రైస్తవ సమాజానికి కాస్తంత ధైర్యంతో కూడిన ఊరట లభించింది అన్నారు. క్రైస్తవులకు బలం లేదు, క్రైస్తవులకు శక్తి లేదు, క్రైస్తవులకు రాజకీయ పలుకుబడి లేదు ,క్రైస్తవులు కొడితే పడి ఉంటారు, క్రైస్తవులు చంపిన ఏం చేయలేరు, క్రైస్తవులను ఏ విధంగానైనా చిత్రహింసలు పెట్టవచ్చు, క్రైస్తవులను ఏ విధంగానైనా అనిచివేయవచ్చు, అనుకునే ప్రతి ఒక్కరికి క్రైస్తవ సమాజం తిరగబడితే దేశ రాజకీయాలను సైతం కూల్చివేయగల శక్తి సమర్థవంతమైన దైవభక్తిని కలిగి ఉంటారనే సంగతిని ఎవరు మర్చిపోవద్దన్నారు. సోషల్ మీడియాలో పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యపై తన సతీమణి జెస్సికా పగడాల మాట్లాడిన కన్నీటి మాటలకు ప్రపంచ క్రైస్తవ సమాజం కన్నీరు పెట్టి ఆదర్శవంతమైన మాటలు పలికినట్లుగా కితావిస్తున్న సందర్భంలో కొంతమంది సంకరజాతి చెత్త వెధవలు చెత్త వెదవలు తప్పుడు పదజాలాలతో కామెంట్స్ పెట్టడం పోలీసు వ్యవస్థకు కండ్లకు కనపడకపోవడం విడ్డూరమన్నారు. కుటుంబ పెద్దను పోగొట్టుకొని బిక్కుబిక్కుమంటున్నా కుటుంబానికి అండగా నిలవాల్సింది పోయి మానసిక వేదనకు గురి చేసే విధంగా వేధించడం ఎంతటి మూర?త్వమో అలాంటి చెత్త కామెంట్స్ ను కొనసాగిస్తున్న చెత్త వెధవలు అర్థం చేసుకోవాలన్నారు. పాస్టర్ ప్రవీణ్ అన్న కుటుంబానికి అండగా నిలవాలని క్రైస్తవ సమాజాన్ని ,ప్రజాస్వామ్య వాదులను కోరారు. కేసు పున:పరీక్షకు ఐక్యమత్యంతో అందరం కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. సీన్ రీ క్రియేట్ చేసే దమ్ము ప్రభుత్వానికి గాని పోలీస్ అధికారులకు గాని డాక్టర్ల సమూహానికి గాని సోషల్ మీడియాలో దొంగ బొంకుడు మాటలతో రెచ్చిపోయే చిల్లర వెధవలకు గాని ఉందా అంటూ సవాల్ విసిరారు. నిండు ప్రాణాన్ని తీసి పక..... పక... నవ్వుతున్న ఎర్రి కుక్క వెధవలు ఏదో ఒక రోజు తలదించుకునే పరిస్థితి తప్పకుండా వస్తుందన్నారు. ఎవరికి నచ్చిన ఎవరికి నచ్చకపోయినా ప్రపంచం గర్వించిన మేధావి పాస్టర్ ప్రవీణ్ పగడాలను తన మరణాంతరం తన బోధనల పట్ల దేశ ప్రజలు, ప్రపంచ క్రైస్తవులు అత్యంత ఆసక్తితో తన చరిత్రను వీక్షిస్తున్న సాక్షాలు ఎంతో గర్వంగా ఉన్నాయన్నారు. మనిషి పుట్టుకలో గొప్పతనం లేదుగానీ మనిషి మరణంలో లక్షల మందిని కదిలించిన ఘనత కేవలం పాస్టర్ ప్రవీణ్ అన్నదేనన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి మూడు నెలలు ప్రతిపక్ష నేతలను అడ్డగోలుగా హత్యలు చేయించిన ఆనవాళ్లు ఉన్నాయన్నారు. మొన్నటికి మొన్న టిడిపి నేత హత్యకు గురైతే ప్రగాఢ సానుభూతిని తెలిపిన సీఎం చంద్రబాబు నాయుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య ఆధారాలు తారుమారు అవుతుండగా కనీసం మాట్లాడకపోవడం ఎంతటి సిగ్గుకరమన్నారు. ఎంత స్థాయికి ఎదిగామన్నది ముఖ్యం కాదు గాని ఎంత నిబద్ధతతో,ఎంతటి మనస్సాక్షితో, ఎంతటి నిజాయితీతో పరిస్థితులను ముందుకు తీసుకెళుతున్నమనేది ప్రధానమైనది అన్నారు. దిక్కుమాలిన విచారణ చేసి కేసుని క్లోజ్ చేసామని ప్రకటించిన అధికారులు పుట్టెడు అబద్దాలతో కేసును విచారించిన సాక్షదరాలు ఆధారాలతో సహా వెలుగులోకి రాబోతున్నాయన్నారు. ఆంధ్ర కూటమి ప్రభుత్వ అహంకారానికి ప్రజలందరూ కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య పట్ల పోరాడుతున్న పాస్టర్లను, క్రైస్తవ సమాజాన్ని, సానుభూతిపరులను, ప్రజాస్వామ్య వాదులను, ఎక్కడికక్కడ అణిచివేస్తూ చిల్లర వెధవలతో బూతులు తిట్టిస్తున్న కూటమి ప్రభుత్వం తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఒక సంపూర్ణ మానవతా వాదిని,ఒక కారణజన్ముని కిరాతకంగా హతమార్చి గొప్పోళ్ళం అయిపోయాము అనుకొని సంబరపడితే కాలం శిక్షించే రోజు ఏ ఒక్కడు చర్యలకు వ్యతిరేకంగా తప్పించుకోలేరన్నది గుర్తుకు ఉంచుకోవాలని తెలుపుతూ అలాంటి చర్యలకు ఎవ్వరూ అతీతులు కారన్నారు. క్రైస్తవ సమాజం కన్నీటి ప్రార్థనలు కూటమి ప్రభుత్వంపై ఎంతటి ప్రభావాన్ని తీసుకురాబోతున్నాయో ప్రత్యక్షంగా చూసే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. పాస్టర్లను నోటికి వచ్చినట్లు దూషిస్తున్న బ్రోకర్ వెధవలకు కాలం తగిన బుద్ధి చెబుతుందన్నారు. హత్యపై క్రూరంగా స్పందిస్తున్న వ్యతిరేక శక్తులు వాళ్ల వాళ్ల కుటుంబాల్లో పెద్దదిక్కును పోగొట్టుకొని ఇదే తరహాలో హత్య చేయబడి యాక్సిడెంట్ గా చిత్రీకరిస్తే ఎలా ఉంటుందో అప్పుడు వాళ్లకు అర్థం అయ్యేది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఇంటలిజెన్స్ పోలీస్ వ్యవస్థకు భారతదేశవ్యాప్తంగా ప్రథమ స్థానం రావడం గర్వకారణం, గొప్పదనం అన్నారు. అదే తరహాలో పోలీసు వ్యవస్థకు ప్రథమ స్థానం రావడం హెూం శాఖ మంత్రిగా విధులు నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిదే గొప్పతనమన్నారు. అయినప్పటికిని కిందిస్థాయి పోలీస్ వ్యవస్థలో సమూలమైన మార్పులు సంభవించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో అనేకచోట్ల అక్రమ కేసులు కడుతున్నట్లు సామాన్య ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి స్టేషన్ లో అక్రమంగా కట్టబడుతున్నటువంటి కేసులలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లయితే తెలంగాణ పోలీస్ శాఖకు దేశవ్యాప్తంగా తిరుగుండదన్నారు. రాష్ట్ర ప్రవీణ్ పగడాల హత్య జరిగిన ప్రాంతం హైదరాబాదుగా గుర్తించి అట్టి కేసును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేదించి పాస్టర్ ప్రవీణ్ పగడాల కుటుంబానికి క్రైస్తవ సమాజానికి న్యాయం చేయాలని కోరినారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులాలకు అన్ని మతాలకు అన్ని జాతులకు అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మున్ముందు అద్భుతాలు సృష్టించాలని మనస్ఫూర్తిగా అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధివిధానాలను చూసి అనేక అంశాలను నేర్చుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వానిది గొప్పదనమైతే ఆంధ్ర ప్రభుత్వాన్ని అణిచివేత అన్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఎందుకు ఓట్లేసాము రా నాయనా అంటూ నెత్తినోరు బాదుకుంటున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్లో కొనసాగుతున్న ప్రతి అభివృద్ధి పనిలో టెండర్ల రూపంలో భయంకరమైన అవినీతి కొనసాగుతుందని ప్రజలు భావిస్తున్నారన్నారు. ప్రశ్నించడం ప్రతి పౌరుని హక్కు అంటూ గుర్తుకు చేశారు. రాజ్యాంగ మూలాలను అణిచివేసే విధంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న తీవ్ర ప్రయత్నాలను, కుట్రలను ప్రజలు గమనించాలన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య కేసులో ఇకనైనా నిజాయితీని ప్రదర్శించకపోతే రానున్న రోజుల్లో గడ్డు పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# హైదరాబాద్ మెట్రోలో బెట్టింగ్ యాడ్స్

## పిల్ దాఖలు..వచ్చే వారానికి వాయిదా

హైదరాబాద్,ఏప్రిల్24(జై భీమ్ న్యూస్):

మెట్రో రైలు లో బెట్టింగ్ ప్రమోషన్ పై హైకోర్టు విచారణ చేపట్టింది. మెట్రో రైల్లో బెట్టింగ్ ఆప్ ప్రమోషన్పై హైకోర్టులో పిల్ దాఖలైంది. అడ్వకేట్ నాగూర్ బాబు ఈ పిల్ దాఖలు చేశారు. హైదరాబాద్ మెట్రో రైలు లిమి-టె-డ్ బోర్డ్ డైరెక్టర్స్ పై సీబీఐ ఎంక్వయిరీ వెయ్యాలని అందులో పేర్కొన్నారు. రోజుకి 5 లక్షల మంది ప్రయాణించే మెట్రో రైలులో ఐఏఎస్, ఐపీఎస్ లు బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ గా ఎలా ప్రమోషన్ అనుమతిస్తున్నారని ప్రశ్నించారు. హెచ్ఎంఆర్ఎల్ లేదా అనుబంధ సంస్థలు ఇల్లిగల్ బెట్టింగ్ అప్ ప్రమోట్ చేయడానికి ఎన్నికోట్ల ముడుపులు తీసుకొన్నారో ఈడీ దర్యాప్తు చేయాలని పిటిషనర్ కోరారు.. తెలంగాణ గేమింగ్ అమెండమెంట్ యాక్ట్ 2017, అమల్లో ఉందని పిటిషనర్ కోర్టుకు తెలిపారు.. పిటిషన్పై విచారించి హైకోర్టు మెట్రో రైలు ఎండీకి నోటీ-సులు జారీ చేసింది.. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతి వాదులకు హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

# ఫ్రీ పాసుల పంపినీలో పరేషాన్

**అనుకూలంగా ఉన్నోళ్లకే పాసులు లేదంటే అంతే**
**ఎక్కడికి పోతున్నాయి ఫ్రీ పాసులు ఎటు మళ్లించబడుతున్నాయి**
**పీఆర్వోల నిర్వాహకంతో అధికారుల పేరుకు తీవ్ర నష్టం సంభవిస్తుంది**
**బ్లాక్ టికెట్ల దందా కొనసాగుతూనే ఉంది**
**ఉప్పల్ స్టేడియాన్ని వేధిస్తున్న అక్రమ టికెట్ల వ్యాపారం**
**రాచకొండ సీపీ లాంటి ఉత్తమమైన అధికారికి మచ్చ తెస్తున్నారు**
**నిర్వాహకుల సాక్షిగా నిండు దందా.!**
**డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)



హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో నిర్వహించబడే ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లకు లెక్కలేనంత గిరాకీ వస్తుందని డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా మ్యాచులు నిర్వహించబడును వారం రోజుల ముందు నుండి టికెట్ల పంపిణీ, ఫ్రీ పాసుల పంపకాలలో ఎక్కడ లేనంత అవకతవకలు జరుగుతుండడం పూర్తిగా ఐపీఎల్ క్రీడను పైస సంపాదన వ్యాపారానికి వాడుకుంటున్నారని విమర్శించారు. బంగారం లాంటి పోలీస్ ఉన్నతాధికారుల ప్రతిష్టకు భంగం వాటిల్లే విధంగా రాచకొండ పరిధిలోని అన్ని శాఖల పిఆర్వోలు ఫ్రీ పాసుల పంపిణీ నిర్వాహకాన్ని అధికారుల ప్రమేయం లేకుండా ఇష్టారాజ్యంగా కొనసాగిస్తున్నారని ప్రజలు తీవ్రంగా పరిగణిస్తున్నారు. స్టేడియం చుట్టూ బ్లాక్ టికెట్ల దందా యదేచ్చగా కొనసాగించబడుతుండగా అట్టి అక్రమ దందా నియంత్రించాల్సిన అన్ని శాఖల అధికారులు పట్టింపు లేని విధంగా ప్రవర్తిస్తుండడం నామూషిగా ఉందన్నారు. అధికారులకు తెలియకుండా ఫ్రీ పాసులు పంపిణీ చేయడం తగదన్నారు. పోలీసు శాఖతో పాటు ఇతర శాఖలకు సీరియల్ నెంబర్లుగా కేటాయించబడుతూ ఇవ్వబడిన ఫ్రీ పాసుల నెంబర్ల ఆధారంగా అట్టిపాసులు ఎవరెవరికి చేరబడుతున్నాయో క్షుణ్ణంగా పరిశీలించి అక్రమంగా పంపిణీ చేయబడిన ఫ్రీ పాసుల దందాను నిలిపివేసేలా పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న అక్రమ టికెట్ల బ్లాక్ టికెట్ల దందాను, ఫ్రీ పాస్ ల అక్రమ పంపిన దందాను, తక్షణమే నిలిపివేసేలా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ టికెట్ల పంపిణీ దందాను నిలువరించలేని అధికారుల మౌనం పలు అనుమానాలకు దారితీస్తుందని గుర్తుకు చేశారు. ఉప్పల్ స్టేడియంలో అక్రమ టికెట్ల వ్యాపార దందాను ఇకనైనా కట్టడి చేయండి అని డిమాండ్ చేశారు. ప్రధానంగా నిజమైన జర్నలిస్టులకు ఐపీఎల్ పాసులు అందకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాంప్లిమెంటరీ టికెట్స్ ఫ్రీ పాసులు లేకుండా కుటుంబాల ముందు తలదించుకుంటున్న నిజాయితీ కలిగిన రిపోర్టర్లు న్యాయం జరిగేది ఎప్పుడు అంటూ ప్రశ్నించారు. న్యూస్ రాయరాని వాళ్లకు అప్పనంగా ఫ్రీ పాసులు పాసు చేస్తుండడం పోలీస్ ఉన్నతాధికారులు గమనించాలన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

హైదరాబాద్,ఏప్రిల్24(జై భీమ్ న్యూస్):

తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఉద్యమ నినాదాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఆ పోస్టులో కేటీఆర్.. 'పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమేగాక గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్ముడు కన్న కలలను కూడా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. ఇవాళ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటు-న్న వేళ.. పల్లెసీమలే దేశానికి పట్టు-గొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణం పోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. సమైక్య పాలనలో దశాబ్దాలపాటు- దగాపడ్డ పల్లెలను దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం. అనితర సాధ్యం.' అని పేర్కొన్నారు. సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరివి÷-లలైంది. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారింది. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్ప.. చెత్త కంపు లేని స్థితి వచ్చింది. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇండ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురికి కాలువల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం దొరికింది. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతలేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామ స్వరాజ్యంలో ఓ స్వర్ణయుగం.' అని కేటీఆర్ రాసుకొచ్చారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి ఊరును మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చింది కేసీఆర్ విజనే. దేశంలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయం. నాడు పదేళ్లపాటు- మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పింది. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవు. గ్రామాల్లో కనీస వసతులు లేవు. పల్లె ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు దిక్కు లేవు.' అని కేటీ-ఆర్ నేటి దుస్థితిని వివరించారు. చివరికి రాష్ట్రంలో పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు. మాజీ సర్పంచ్ల బిల్లులకే మోక్షం లేదు. దేశంలోనే ఆదర్శ గ్రామాలకు చిరునామాగా నిలిచిన తెలంగాణ పల్లెలు అధ్వాన పరిస్థితులకు అడ్రస్గా మారడం అత్యంత బాధాకరం. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన తీరును తెలంగాణ పల్లె ప్రజలు గమనిస్తున్నారు.

# సంపాదకీయం

## ఆంగ్లభాష అనివార్యమే!

ప్రపంచ పరస్పరం అర్థం చేసుకోవడానికి భాష ఒక బలమైన వారధి. భాష అంటే మానవాళి భావాలను ఒకరితో ఒకరు తమ ఆలోచనలను, భావాలను, సమాచారాన్ని పంచుకోవడానికి ఉపయోగించే ఒక వ్యవస్థ. భాష ద్వారానే మనుషులు తమ సంస్కృతిని, జ్ఞానాన్ని తరతరాలకు బదిలీ చేస్తారు. ఒకనాటి బ్రిటిష్ సామ్రాజ్య విస్తరణ ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఆంగ్లం మాట్లాడే వారి సంఖ్య అనూహ్యంగా పెరిగింది. భాష కేవలం భావ వ్యక్తీకరణకు ఒక సాధనమే కాదు ! అంతకు మించి ఒక గొప్ప సాంస్కృతిక సంపద అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 23న ఆంగ్ల సాహిత్య శిఖరం, నాటక చక్రవర్తి విలియం షేక్స్పియర్ పుట్టిన రోజుతోపాటు మరణించిన రోజు కూడా కావడంతో ఈ రోజును ఆంగ్ల భాషా దినోత్సవంగా జరుపుకోవడం విశేషం. 1564 ఏప్రిల్ 23న జన్మించిన ఆయన విధి విచిత్రంగా సరిగ్గా 52 ఏళ్ల తర్వాత 1616 ఏప్రిల్ 23న కన్నుమూశారు. ఆంగ్ల సాహిత్యంలో తిరుగులేని రచయితగా షేక్స్పియర్ ఆధునిక ఆంగ్లభాషపై చెరగని ముద్రవేశారు. భాషతో ఆయన చేసిన సృజనాత్మక ప్రయోగాలు అద్భుతం. వందలాది కొత్తపదాలు, పదబంధాలను ఆంగ్ల భాషకు అందించారు. నేడు మనం విరివిగావాడే 'గాసిప్', 'ఫ్యాషన్', 'లోన్లీ' వంటి పదాలు మొదట షేక్స్పియర్ కలం నుండి జాలువారినవే. అంతేకాదు, 'బ్రేక్ ది ఐస్', 'ఫైంట్-హార్టెడ్', 'లవ్ ఈజ్ బ్లైండ్' వంటి ఎన్నో అందమైన పదబంధాలను ఆయనే పరిచయం చేశారు. ఆయన రచించిన 39 నాటకాలు, 154 సొనెట్‌లు, మూడు సుదీర్ఘ కథన పద్యాలు ఆంగ్ల సాహిత్యానికి దివ్యమైన కానుకలు. నిపుణులు భావించేదాని ప్రకారం ఆయన రచనల్లోని విషాదఛాయలు ఆయన వ్యక్తిగత జీవితంలోని దురదృష్టకర సంఘటనలకు అద్దంపడతాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే షేక్స్పియర్ సుమారు 1700 కొత్త పదాలను ఆంగ్ల భాషకు బహూకరించారు. 2025 సంవత్సరానికి ప్రపంచ ఆంగ్ల భాషా దినోత్సవం ఇతివృత్తం 'ఇంగ్లీష్: నిజంగా ప్రపంచ భాష'. ఈ అంశం ప్రపంచ భావ వ్యక్తీకరణ, సహకారంకోసం ఆంగ్లం పోషిస్తున్న కీలక పాత్రను నొక్కి చెబుతుంది. అంతేకాకుండా, ఆంగ్లం విభిన్న సంస్కృతులను ఎలా కలుపుతుంది ? భావ వ్యక్తీకరణ అడ్డంకులను ఎలా తగ్గిస్తుంది? అనే విషయాలపై చర్చలు జరుగుతాయి.అంతర్జాతీయ దౌత్యం, సాహిత్యం, శాస్త్రవిజ్ఞానం, విద్య వంటి అనేక రంగాలలో ఆంగ్లం ప్రాముఖ్యతను ఈ రోజున గుర్తు చేసుకుంటారు. నేటి ప్రపంచంలో బహుభాషావాదం ప్రాధాన్యతను, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు ప్రపంచంలో ఆంగ్ల భాష ప్రత్యేక స్థానాన్ని చాటి చెప్పడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం.యునెస్కో 2010లో మొదటిసారిగా ఈ దినోత్సవాన్ని నిర్వహించింది. ప్రపంచంలోని 75 కంటే ఎక్కువ దేశాలు ఆంగ్లాన్ని తమ అధికారిక భాషగా గుర్తించాయి. భాషను అన్వేషించడం ద్వారా బహుభాషావాదం సాంస్కృతిక వైవిధ్యాన్ని ఎలా పరిరక్షిస్తుందో తెలియజేయడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. ఆంగ్ల భాషా దినోత్సవం చరిత్ర, సంస్కృతి, భాషతో ముడిపడి ఉన్న విజయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం దీని ముఖ్యోద్దేశం. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా మాట్లాడే రెండవ భాషగా ఆంగ్లం తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ప్రపంచీకరణ యుగంలో ఆంగ్లం నేర్చుకోవడం ఒక అనివార్య అవసరంగా మారింది. వివిధ దేశాల ప్రజలు ఒకరితో ఒకరు సులభంగా సంభాషించడానికి ఇది ఒక విశ్వ వేదికగా ఉపయోగపడుతుంది. బహుళజాతి కంపెనీలు ఆంగ్లంపై పట్టు ఉన్న ఉద్యోగులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నాయి. ప్రపంచంలోని అనేక ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో ఆంగ్ల మాధ్యమంలోనే విద్యాబోధన కొనసాగుతోంది. సైన్స్, ఏవియేషన్, కంప్యూటర్లు, దౌత్యం, పర్యాటకం వంటి అనేక కీలక రంగాలకు సంబంధించిన ప్రామాణిక గ్రంథాలు అధికంగా ఆంగ్లంలోనే అందుబాటులో ఉన్నాయి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలకు ఆంగ్లమే ప్రాథమిక ఆధారం. నేటి డిజిటల్ యుగంలో ప్రపంచవ్యాప్తంగా కంప్యూటర్లలో నిక్షిప్తం చేయబడిన సమాచారంలో 80 శాతానికి పైగా ఆంగ్లంలోనే ఉండటం విశేషం. దాదాపు అన్ని ముఖ్యమైన వెబ్‌సైట్‌లు ఆంగ్లంలోనే రూపొందించబడ్డాయి. అంతర్జాతీయ వ్యాపార లావాదేవీలకు ఆంగ్లం ఒక కీలకమైన సాధనం. ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య సంబంధాలు విజయవంతంగా కొనసాగించడానికి ఆంగ్ల భాషా పరిజ్ఞానం అవసరం. ఆంగ్లం నేర్చుకోవడం కేవలం ఉద్యోగ అవకాశాలనే కాకుండా ఇతర సంస్కృతులను అర్థం చేసుకోవడానికి, విభిన్న ప్రాంతాల ప్రజలతో నిజమైన అనుబంధం ఏర్పరచుకోవడానికి, వారి జీవనశైలిని తెలుసుకోవడానికి కూడా సహాయపడుతుంది.ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 కోట్ల మంది ప్రజలు ఈ భాషను మాట్లాడుతున్నారు. ఈ సంఖ్య 2050 నాటికి 200 కోట్లకు చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మన భారతదేశంలో దాదాపు 14 కోట్ల మంది అంటే జనాభాలో 10 శాతం మంది ఆంగ్లం మాట్లాడేవారు ఉన్నారు. ఆంగ్లం మాట్లాడే వారిని 'ఆంగ్లోఫోన్స్' అని పిలుస్తారు. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో రెండవ స్థానంలో ఉన్న మాండరిన్ చైనీస్ కంటే ఆంగ్లం మాట్లాడే వారి సంఖ్య 28 శాతం అధికంగా ఉండటం గమనార్హం. సుమారు 1500 సంవత్సరాల క్రితం కేవలం మూడు తెగల ప్రజలు మాత్రమే ఈ భాషను మాట్లాడేవారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 95 కోట్ల మంది ఆంగ్లాన్ని వారి మొదటి భాషగా, మరో 60 కోట్ల మంది రెండవ భాషగా మాట్లాడుతున్నారు. ఆంగ్లం ప్రపంచంలో అత్యంత విస్తృతంగా మాట్లాడబడుతున్నందున దీనిని తరచుగా 'ప్రపంచ భాష' గా అభివర్ణిస్తారు. ఇది ఆధునిక యుగం భాష. అనేక దేశాలలో అధికారిక భాష కానప్పటికీ ప్రస్తుతం ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా బోధించే ఒక విదేశీ భాషగా ప్రాచుర్యం పొందింది. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీతో సహా అనేక ముఖ్యమైన అంతర్జాతీయ సంస్థల అధికారిక భాషల్లో ఆంగ్లం ఒకటి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో పనిచేసే వ్యోమగాములకు రష్యన్‌తో పాటు ఇది ఒక సహ అధికారిక భాష కావడం దీని ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఆంగ్లం మాట్లాడే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. ఆంగ్లం ఇతర భాషల నుండి అనేక పదాలను స్వీకరించింది.

## ఫెడ్ చీఫ్‌ను తొలగించే ఉద్దేశం లేదు

వాషింగ్టన్: అమెరికా ఫెడరల్ చీఫ్ జెరోమ్ పావెల్‌ను తొలగించడం లేదని అధ్యక్షులు ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ ప్రతీకార సుంకాలతో ద్రవ్యోల్బణం పెరగనుందని ఇటీవల జెరోమ్ పావెల్ ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్‌పై ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఆయనను పదవి నుండి తొలగిస్తారంటూ ప్రపంచమార్కెట్లలో ఆందోళనను రేకెత్తించాయి. ఈ అంశంపై మంగళవారం ట్రంప్ స్పందించారు. జెరోమ్‌ను తొలగించే ఉద్దేశ్యం తనకు లేదని అన్నారు. వడ్డీరేట్లను తగ్గించడంపై పావెల్ మెరుగ్గా స్పందించాల్సివుందని తాను కోరుకుంటున్నానని అన్నారు. వడ్డీ రేట్లను తగ్గించడానికి ఇది సరైన సమయమని అన్నారు. చైనాపై విధించిన ప్రతీకార సుంకాలపై ట్రంప్ వెనక్కి తగ్గినట్లు కనిపిస్తోంది. "145 శాతం సుంకాలు చాలా అధిక స్థాయి అని, ఇది గణనీయంగా తగ్గుతుంది" అని ట్రంప్ మంగళవారం అంగీకరించారు. చైనా నుండి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలు గణనీయంగా తగ్గుతాయని, కానీ సున్నా మాత్రం కావని అన్నారు. చైనా తమతో ఏదైనా ఒప్పందాన్ని కుదుర్చుకోవాల్సిందేనని అన్నారు.

# పొత్తుతో చిత్తయ్యేదెవరు?




గత లోక్‌సభ ఎన్నికలకు ముందు విడిపోయిన ఎఐఎడిఎంకె, బిజెపి పొత్తు ఒకటిన్నర సంవత్సరాల తర్వాత, 2026 ప్రారంభంలో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు తిరిగి ఏర్పర్చుకొనేందుకు రెండు పార్టీలు ముందడుగు వేస్తున్నాయి. 2021లో అధికారాన్ని కోల్పోయినప్పటి నుండి తన ప్రాబల్యాన్ని కోల్పోతూ వస్తున్న ఎఐఎడిఎంకె డిఎంకె నేతృత్వంలోని కూటమిని అధికారం నుండి తొలగించే ప్రయత్నాలలో బిజెపితో చేతులు కలిపేందుకు సిద్ధమవుతున్నది. మరోవంక, దక్షిణాదిన వ్యాప్తి చెందేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించక పోవడంతో తమిళనాడులో బలం పెంచుకునేందుకు బిజెపి సైతం ఆత్రుతతో వ్యవహరిస్తున్నది.అయితే ఆ రెండు పార్టీలు తప్పనిసరి పరిస్థితులలో చేతులు కలుపుతున్నా ఆచరణలో పరస్పరం అవిశ్వాసంతో వ్యవహరిస్తున్నాయి. ఆయా పార్టీలలో సైతం పొత్తుకు సానుకూలమైన సంకేతాలు కనిపించడం లేదు.ముఖ్యమంత్రి, డిఎంకె అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ నియోజకవర్గాల పునర్విభజన, త్రిభాషా విధానం వంటి అంశాలను దూకుడుగా లేవనెత్తడంతో పాటు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంతో సంఘర్షణకు దిగడం ద్వారా 'తమిళ్ ప్రైడ్' ఆయుధంగా ప్రజల సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారు. ఓ విధంగా రాష్ట్రరాజకీయాలపై ఆధిపత్యంతో వ్యవహరిస్తున్న డిఎంకెను ఎదుర్కొనేందుకు అవసరమైన సైద్ధాంతిక, రాజకీయ పటుత్వం ఎఐఎడిఎంకె- బిజెపి కూటమిలో కనిపించడం లేదు. బిజెపితో తిరిగి పొత్తు పెట్టుకోవడంపై ఎఐఎడిఎంకెలో అసంతృప్తి గుసగుసలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. చివరకు ఈ పొత్తులో కీలకంగా కనిపించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా సైతం ఒత్తిడులు ఎదుర్కొంటున్నట్లు కనిపిస్తున్నది. ఆయన మద్దతుతోనే బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై ఏకపక్షంగా వ్యవహరిస్తూ, అన్నాడిఎంకెను మాత్రమే కాకుండా పార్టీలో కీలక నేతలను సైతం దూరం చేసుకున్నారని తెలుస్తోంది. పొత్తు ప్రకటన కోసం చెన్నైకి రావడానికి రెండు రోజుల ముందు కొంతమంది బిజెపి కార్యకర్తలు ఢిల్లీ వెళ్లి ఆయనను కలిసి అన్నామలైను అధ్యక్ష పదవి నుండి తొలగించాలని కోరితే ఆయన తీవ్రమైన ఆగ్రవేశాలు వ్యక్తం చేశారు.నాయకత్వం విషయం తమకు వదిలివేసి బూత్ స్థాయిలో పార్టీ పని చూసుకోండి అంటూ మందలించి పంపించారు. నాయకులపై ఫిర్యాదు చేయడానికి ఢిల్లీకి రావద్దని హెచ్చరించారు. అయితే, ఎఐఎడిఎంకెతో పొత్తు కోసం ఏప్రిల్ 10న అమిత్ షా చెన్నైకి వచ్చినప్పుడు, దాని నాయకుడు ఇ కె పళనిస్వామి విమానాశ్రయంలో తనకు స్వాగతం చెప్పేందుకు రాకపోవడంతో ఖంగుతిన్నారు. ఆ రోజు సాయంత్రం అనుకున్న ఎన్‌డిఎ మీడియా సమావేశం బిజెపి సమావేశంగా మారింది. దానితో వెంటనే ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతకర్త గురుమూర్తి వద్దకు వెళ్లి సమాలోచనలు జరిపారు. ఆ వెంటనే అన్నామలై సైతం వెళ్లి ఆయనను కలిశారు. అన్నాడిఎంకె- బిజెపి పొత్తులో మొదటి నుండి గురుమూర్తి కీలక భూమిక నిర్వహిస్తున్నారు. ఆ తర్వాతనే రాష్ట్ర అధ్యక్షుడిని మార్చడం, మరుసటి రోజు మాజీ అన్నాడిఎంకె నేత నైనార్ నాగేంద్రన్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకటించిన తర్వాతనే పొత్తు ఖరారు చేస్తూ అమిత్ షా ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి పళనిస్వామి రావడం జరిగింది. అయితే ఆ తర్వాత తమ పొత్తు సీట్ల సర్దుబాటు వరకే అని, ఎన్నికల అనంతరం తాము ఏర్పాటు చేయబోయే మంత్రివర్గంలో బిజెపి ఉండబోదని పళనిస్వామి ప్రకటించడం గమనార్హం. అన్నాడిఎంకెతో పొత్తు ప్రకటించిన తర్వాత ఇటీవలి సంవత్సరాలలో బిజెపి వైపు ఉన్న మాజీ ఎఐఎడిఎంకె నాయకులు, మాజీ సిఎం ఓ పన్నీర్ సెల్వం, తన సొంత పార్టీ ఎఎంఎంకెకు నాయకత్వం వహిస్తున్న టిటివి దినకరన్ వంటి వారు ఈ కూటమికి దూరంగానే కనిపిస్తున్నారు. బిజెపి- ఎఐఎడిఎంకె కూటమి అటువంటి పార్టీలను ఎన్‌డిఎ కూటమిలో ఎలా తీసుకురాగలదో చూడాలి. చెన్నైలో తమ కూటమిని ప్రకటిస్తూ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా బిజెపి ఎఐఎడిఎంకె అంతర్గత విషయాలలో జోక్యం చేసుకోదు లేదా తొలగించిన నాయకులను తిరిగి చేర్చుకోవాలని వారిని అడగదు. ఎటువంటి జోక్యం ఉండదు అని స్పష్టమైన హామీ ఇవ్వాల్సి రావడం గమనార్హం. 2016 ఎన్నికలలో స్వతంత్రంగా పోటీ చేసిన బిజెపి ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. దాని 188 మంది అభ్యర్థులలో ఎనిమిది మంది తప్ప మిగిలిన వారందరూ డిపాజిట్లు కోల్పోయారు. 2.8% వద్ద, బిజెపి ఓట్ల వాటా 2011 ఎన్నికలలో పొందిన 2.2% నుండి స్వల్పంగా మాత్రమే పెరిగింది. అంతకు ముందు లోక్ సభ ఎన్నికలకు మాత్రమే పరిమితమైన ఎఐఎడిఎంకె- బిజెపి పొత్తు మొదటిసారిగా 2021లో అసెంబ్లీ ఎన్నికలకు విస్తరించింది. దానితో మొదటిసారిగా బిజెపి నాలుగు సీట్లు గెల్చుకోగలిగింది. ఆ పార్టీ రాష్ట్రంలో అసెంబ్లీ సీట్లను గెలుచుకోవడం ఇది మూడోసారి మాత్రమే. ఎఐఎడిఎంకె సీట్ల సంఖ్య 66కు పడిపోయింది. చాలా సీట్లలో పోటీ చేసిన ఎఐఎడిఎంకె తన ఓట్ల వాటాను 33.3%కి తగ్గించుకుంది. అయితే, కేవలం 20 సీట్లలో పోటీ చేసినప్పటికీ బిజెపి ఓట్ల వాటా స్వల్పంగా 2.6%కి పడిపోయింది. సెప్టెంబర్ 2023 లో, ఎఐఎడిఎంకె నాయకత్వంపై అన్నామలై చేసిన వ్యాఖ్యలు రెండు పార్టీల మధ్య సంబంధాలను తెంచుకొనే వరకు వెళ్లడంతో 2024 లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేశాయి. డిఎంకె నేతృత్వంలోని ఇండియా బ్లాక్ రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాలను గెలుచుకోవడం ద్వారా తన ఆధిపత్యాన్ని కొనసాగించడంతో వారిద్దరూ ప్రభావం చూపలేకపోయారు. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలను అసెంబ్లీ స్థాయిలో పరిశీలిస్తే, ఒక్క సీటు కూడా గెలవలేకపోయినప్పటికీ, బిజెపి 59 సెగ్మెంట్లలో రెండవ స్థానంలో, 64 సెగ్మెంట్లలో మూడవ స్థానంలో నిలిచింది. వీటిలో, బిజెపి 56 అసెంబ్లీ సెగ్మెంట్లలో 20 శాతం కంటే ఎక్కువ ఓట్లను, 20 సెగ్మెంట్లలో 30 శాతం కంటే ఎక్కువ ఓట్లను సాధించింది. ఆ బలంతోనే వచ్చే ఎన్నికలలో తన ఉనికిని మరింతగా పెంచుకునేందుకు బిజెపి ఉత్సాహ పడుతున్నది. తమిళ పార్టీలు తమ సైద్ధాంతిక పటుత్వం కోల్పోయాయని, దానితో ఇప్పుడు జాతీయ రాజకీయ పార్టీలకు తమిళనాడులో అనువైన వాతావరణం ఏర్పడుతున్నదని తుగ్లక్ సంపాదకుడు ఎస్ గురుమూర్తి భావిస్తున్నారు. అందుకనే అన్నాడిఎంకె- బిజెపి కూటమిని తమిళ ప్రజలు ఆదరిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, జయలలిత మరణం తర్వాత అన్నాడిఎంకె శ్రేణులు అందరినీ ఉమ్మడిగా తీసుకెళ్లగల నాయకత్వం ఆ పార్టీలో కనిపించడం లేదు. మరోవంక బిజెపిని 'తమిళ్ వ్యతిరేక' పార్టీగా ప్రజలు చుస్తున్నారని, అందుకనే ఆ పార్టీతో పొత్తు పెట్టుకొని దెబ్బ తిన్నామని గతంలో ఆ పార్టీ నాయకులు బహిరంగంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవి వ్యవహారం సైతం బిజెపిని 'తమిళ వ్యతిరేక' పార్టీగా చూపే ప్రయత్నాలకు ఊతం కలిగిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులే ఆందోళన చెందుతున్నారు. అసెంబ్లీ రెండు సార్లు ఆమోదించిన బిల్లులను ఆమోదించకుండా పక్కన పడవేయడం ద్వారా సుప్రీం కోర్టు ద్వారా చివాట్లు తిన్న తర్వాత కూడా ఆయన వైఖరిలో మార్పు కనిపించడం లేదు. ఆ బిల్లుల్లో ఒక బిల్లు విశ్వవిద్యాలయాల వ్యవహారాలలో గవర్నర్ పాత్ర నామమాత్రమే అని స్పష్టం చేస్తుంది. ఏప్రిల్ 16న అన్ని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు, రిజిస్ట్రార్‌లతో ముఖ్యమంత్రి స్టాలిన్ సమావేశం నిర్వహించారు. అయితే విశ్వవిద్యాలయాలపై ముఖ్యమంత్రి కన్నా తానే అధికుడని సంకేతం ఇచ్చేందుకు ఏప్రిల్ 25 నుండి మూడు రోజుల పాటు ఊటీలో అన్ని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల సమావేశం ఏర్పాటుచేసి, దానికి స్వయంగా ఉపరాష్ట్రపతి జగదేవ్ ధంకర్‌ను ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా ఈ విధంగా సమావేశం ఏర్పాటు చేయడం సుప్రీంకోర్టు తీర్పు ధిక్కారమే అంటూ కేవలం డిఎంకే కూటమిలోని పక్షాలే కాకుండా అన్నాడిఎంకె,- బిజెపి కూటమిలోని పక్షాలు సైతం ఆగ్రవేశాలు వ్యక్తం చేస్తున్నాయి. చివరకు బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు సైతం గవర్నర్ చర్యను సమర్థింపలేక పోతున్నారు. గవర్నర్ చర్యలు రాజకీయంగా డిఎంకె కూటమికి బలం చేకూరుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకనే తక్షణమే గవర్నర్‌ను మార్చాలని చూస్తున్నట్లు తెలుస్తున్నది. మరోవంక, అన్నామలైని కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకురావడం ద్వారా తమిళ రాజకీయాల్లో కీలక వ్యక్తిగా కొనసాగించాలంటూ అమిత్ షా చేస్తున్న ప్రయత్నాలు సైతం ఈ కూటమి సయోధ్యకు ప్రశ్నార్థకం చేస్తున్నాయి. పరస్పర వైరుధ్యాల మధ్య ఈ కూటమి వచ్చే ఏడాది ఎటువంటి ఫలితాలు సాధించగలదో చూడాల్సి ఉంది.

# ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం

**వారికి మద్దతు ఇస్తున్న వారిని సైతం వదలబోం**
**కలలో కూడా ఊహించని విధంగా శిక్ష వేస్తాం**
**వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే**
**బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ ఘాటు హెచ్చరిక**

**పట్నా,ఏప్రిల్24(జై భీమ్ న్యూస్):**

ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. ఇది భారతీయ ఆత్మపై జరిగిన దాడి అని ప్రధాని అభివర్ణించారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లిచుకోక తప్పదన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. వారు భారత్ ఆత్మపై దాడి చేసే దుస్సాహసం చేశారు. ప్రపంచానికి మేము చెప్పేది ఒక్కటే.. ఉగ్రవాదులను, వారికి సాయమందించిన వారందరికీ గుర్తించి శిక్షిస్తాము. భూమి అంచుల వరకూ వారిని వెంటాడి పట్టుకుంటాము. ఉగ్రవాదంతో భారత్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయలేరని మోదీ నిప్పులు చెరిగారు. పహెల్గామ్‌లోని బైసారంలో పర్యటనకు వచ్చిన టూరిస్టులను మంగళవారం నాడు ఉగ్రవాదులు కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది మృతి చెందారు. ఈ దాడి కుట్రదారు పాక్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం మోదీ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ కమిటీ- పాక్‌పై పలు చర్యలకు ఉపక్రమించింది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడంతో పాటు- దౌత్య పరమైన చర్యలకు ఉపక్రమించింది. పాక్‌లో భారత సాయుధదళాల సలహాదారులను వెనక్కు పిలిపించుకోవడంతో పాటు- ఇక్కడున్న పాక్ రక్షణ శాఖ సలహాదారులను కూడా దేశం వీడాలని ఆదేశించింది. ఈ క్రమంలో ప్రధాని మాట్లాడుతూ ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం అని మోదీ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం.



ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. ఈ సందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదని మోదీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా ఉగ్రవాదుల ఘాతుకాన్ని ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో యావత్ దేశం ఏకమైందని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సభా ఏర్పాట్లు పరిశీలించిన ప్రవీణ్ కుమార్

**కాంగ్రెస్,బిజెపి పార్టీల వ్యతిరేక సభ కాదు**
**ప్రజలంతా స్వచ్ఛందంగా రావాలని పిలుపు**
**బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు**
**డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్ :**

ఈ నెల 27 న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరగనున్న 25 ఏళ్ల బీఆర్ఎస్ మహా సభ కోసం జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.బీ ఆర్ఎస్ స్థానిక సీనియర్ నాయకులతో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోలీస్ ఉన్నతాధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్సీ కవితతో పాటు పత్రిక సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బహిరంగ సభ విజయవంతం కావడానికి ఎలాంటి అవాంతరాలు ఎదురవకుండా ముందు నుండే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీసులతో పాటు బీఆర్ఎస్ వాలంటీర్లు కూడా ఉంటారని పేర్కొన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్,పార్కింగ్ మరియు సభా ప్రాంగణంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి వివరించారు. సభా నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నామని,సిసి టివి కెమెరాలతో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని తెలియజేశారు. మోసానికి గురైన తెలంగాణ ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీ మిద అభిమానంతో,కేసిఆర్ మీద ప్రేమతో సభకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రత్యేక రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ పోషించిన పాత్ర,అమరవీరుల త్యాగాలు,పదేళ్ల అధికారంలో బీఆర్ఎస్ సాధించిన ఘనత వంటి అంశాలపై కేసిఆర్ ప్రసంగిస్తారని,భవిష్యత్తులో తెలంగాణను దోపిడీదారుల నుండి కాపాడుకోవడానికి ఏం చేయాలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. ఈ సభ కాంగ్రెస్,బీజెపి పార్టీలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్నది కాదని,తెలంగాణ ప్రజల కష్టాలు కన్నీళ్లు తుడిచి,భవిష్యత్తుకు దారులు వేసే సభ అని స్పష్టం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్,మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్,పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు మిగతా నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో మృతులకు ఆమ్ ఆద్మీ పార్టీ సంతాపం




**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన 26 మంది అమాయక భారతీయుల మృతికి ఆమ్ ఆద్మీ పార్టీ గురువారం సాయంత్రం బెంగళూరు నగరంలోని బ్రిగేడ్ రోడ్డులో కొవ్వొత్తులను వెలిగించి సంతాపం తెలిపింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం గుండప్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జగదీష్ చంద్ర, అనిల్ నాచప్ప, పుట్టన్న, వీణా సర్రావు, శశిధర్ ఆరాధ్య, అన్నా నాయక్, శివకుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మోడీకి ఇజ్రాయిల్ ప్రధాని ఫోన్

**న్యూఢిల్లీ,ఏప్రిల్24(జై భీమ్ న్యూస్):**

ప్రధాని నరేంద్రమోడీకి, ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఫోన్ చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఇరువురు నేతలు చర్చించుకున్నట్లు- విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి గురువారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దాడికి పాల్పడిన టె-ర్రరిస్టుల్ని, వారి మద్దతుదారుల్ని న్యాయం ముందు నిలబెట్టాలనే భారతదేశ దృఢ సంకల్పానికి ఇజ్రాయిల్ మద్దతుగా నిలిచింది. జోర్డాన్ రాజు అబ్దుల్లా -2 కూడా ప్రధాని మోడీకి ఫోన్ చేసినట్లు- విదేశాంగ శాఖ తెలిపింది. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ, భారత దేశానికి మద్దతుగా ఉంటామని చెప్పారు. బుధవారం, భారతదేశంలోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై పోరాటంలో సాంకేతికత, పద్ధతి మరియు నిఘా వంటి రంగాలలో భారతదేశానికి నిరంతర సహకారం ఉంటు-ందని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు, ఈ రోజు తెల్లవారుజామున విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌కి ఫ్రెంచ్ విదేశాంగ మంత్రి జీన్ నోయెల్ బారోట్ ఫోన్ చేసి, సంఘీభావం ప్రకటించారు.

# తీవ్రవాద మృగాల మారణ హోమంలో అసువులు బాసిన భారతీయులకు శ్రద్ధాంజలి

**సత్యసాయి జిల్లా జై భీమ్ న్యూస్ :**

హిందూపురం జామియా ఈద్గా సర్కిల్లో గురువారం సాయంకాలం 5 గంటలకు కొవ్వొత్తులతో అశ్రునివాళి కార్యక్రమం జరిగింది. ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యంలో అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ తీవ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకలిద్దాం భారత దేశాన్ని అఖండ భారతంగా నిర్మిద్దాం అనే నినాదాలతో కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి హేయమైన చర్య అని బాధితులుకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తీవ్ర వాదులను దుర్మార్గులను వెంటనే ఎన్కౌంటర్ చేయాలని భారత సైన్యం ప్రతీకారం గా పాకిస్తాన్ పై సర్జికల్ దాడి చేసి తిప్పి కొట్టాలని ఇస్లాం సందేశం ఒక మానవునికి చంపితే సమస్త మానవాళిని చంపినట్లేనని ఒక మానవుడిని కాపాడితే సమస్త మానవాళిని కాపాడినట్లే అని అన్నారు. కొందరు ఈ దాడి సాకుతో భారత దేశంలో శాంతి సామరస్యాలు జాతీయ సమైక్యత దేశ సుస్థిరత ను భంగం చేసి రాజకీయాలు చేయటం శోచనీయం అని అన్నారు.




మతోన్మాదంతో దేశ అభివృద్ధి నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వత్తులతో కాశ్మీర్ మారణ హోమంలో దారుణంగా అసువులు బాసిన భారతీయ సోదరులకు అశ్రునివాళి అర్పిస్తూ శాంతి సామరస్య నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ముస్లిం ఐక్య వేదిక సభ్యులు అజ్మతుల్లా ఖాన్, ఇందాద్ .మౌలానా శాబుద్దీన్, మౌలానా అన్సారీ, జమీల్, అమానుల్లా, చాంద్ బాషా, బిలాల్ అమీన్, మొబైల్ అసోషియేషన్, రియల్ ఎస్టేట్ అసోషియేషన్, హ్యూమనిజమె, సల్తనతె ఖుదాదాత్ సభ్యులు,313 సభ్యులు,అబ్దుర్రహమాన్.తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 14 మంది సభ్యులు లొంగుబాటు

**మల్టీ జోన్ -1 ఐజీపీ ఎస్ చంద్రశేఖర్ రెడ్డి**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కి చెందిన 14 మంది సభ్యులు మల్టీ జోన్ -1 ఐజీపీ, ఎదుట వరంగల్ కమీషనరేట్ నందు లొంగిపోవడం జరిగింది. తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ కమిషనరేట్ పోలీసుల సమక్షంలో అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులను తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం కోసం జిల్లాల వారిగా నిర్వహిస్తున్నటువంటి పోరు కన్నా ఊరు మిన్న, మన ఊరికి తిరిగి రండి. ఆపరేషన్ చేయూత వంటి అనేక ఆదివాసీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా లొంగిపోయినటువంటి నిషేదిత మావోయిస్టు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయల గురించి తెలుసుకుని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని వివిధ హోదాలో పనిచేయుచున్న 14 మంది నిషేధిత సిపిఐ మావోయిస్టులు ఏరియా కమిటీ సభ్యులు (ఏసీఎం)- 02, పార్టీ సభ్యులు (పీఎం)- 07, మిలిషియా కమాండర్- 01, మిలిషియా సభ్యులు- 04, మొత్తం 14 మంది ఈరోజు మల్టీ జోన్ -1 ఐజీపీ ఎదుట లొంగిపోవడం జరిగింది. లొంగిపోయిన వారి వివరాలు ఎటిబిఎస్ జెడ్సి డివిజనల్ కమిటీలో పని చేసిన గాలికొండ ఏరియా కమిటీకి చెందిన ఏరియా కమిటీ సభ్యుడు మడవి అంద ఏ రాజేష్, కేంద్ర కమిటీ సభ్యుడు గాజర్ల రవి అలియాస్ ఉదయ్ కి చెందిన ప్రొటెక్షన్ టీం లో పని చేసిన ఏరియా కమిటీ సభ్యురాలు సోడి కోసి. వివిధ మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీలలో పని చేసినటువంటి పార్టీ సభ్యులు అయిన మరకం హిడుమే, మడకం జోగి అలియాస్ కోవాసి జోగి, పోడియం భూమిక అలియాస్ సోడి కోసి అలియాస్ వెన్నెల, సోడి బుద్రి అలియాస్ బద్రి, మడవి పూజే, హేమ్లా సోను, సోడి రమేష్ అలియాస్ భీమా మరియు మిలిషియా సభ్యులుగా పని చేసిన అట్టం బుద్ర, కోవాసి ఇడుమ, కోర్సా లాలు, హేమ్లా సుక్కు అలియాస్ అర్జున్, కోర్సా సుక్కుపై లొంగిపోయినటువంటి మావోయిస్టు పార్టీ సభ్యులు అగ్రనాయకుల ఆదేశాల




మేరకు ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా రాష్ట్రలలో అనేక పలు విధ్వంసకర సంఘటనలలో, పోలీసులపై దాడి చేసిన ఘటనలలో మరియు అమాయక ప్రజలను ఇన్ఫార్మర్ల నెపంతో హత్య చేసిన పలు సంఘటనలలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవనీయులైన మల్టీ జోన్ - 1 ఐజీపీ మాట్లాడుతూ గడిచిన సంవత్సర కాలంగా తెలంగాణ రాష్ట్ర పోలీసులు నక్సల్ వ్యతిరేక కార్యక్రమాలలో విశేషంగా కృషి చేయడం జరిగింది. అందులో భాగంగా జనవరి, 2024 నుండి ఈ రోజు వరకు వివిధ సందర్భాలలో జరిగిన ఎదురు కాల్పులలో 18 మంది సాయుధ మావోయిస్టులు, వారిలో ముగ్గురు (03) రాష్ట్ర కమిటీ సభ్యులు చనిపోవడం జరిగింది. జనవరి, 2025 నుండి నేటి వరకు వివిధస్థాయిలలో పని చేస్తున్న 12 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయడం జరిగింది మరియు ఒక (01) రాష్ట్ర కమిటీ సభ్యురాలితో పాటు మొత్తం 250 మంది మావోయిస్టులు స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలవడం జరిగింది. భారత దేశంలోనే అత్యుత్తమమైన సరెండర్ పాలసీని తెలంగాణా రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతున్నది. అందులో భాగంగా లొంగిపోయిన నక్సలైట్లకు, వారి పునరావాసం కొరకు ఈ క్రింది సదుపాయాలు కల్పించడం జరుగుతున్నది. వారి మీద ప్రకటించబడి ఉన్న రివార్డు డబ్బులను వారు లొంగిపోయిన 24 గంటలలోపు బ్యాంకు డిడి రూపంలో అందచేయడం జరుగుతున్నది. వారికి ఆరోగ్యపరంగా సమస్యలున్నట్లైతే, తగు వైద్య చికిత్స చేయించి, నయం చేయించడం జరుగుతున్నది. వారి యొక్క పునరావాసానికి తగువిధంగా ప్రభుత్వం నుండి సహాయం మరియు తోడ్పాటును అందచేసి, పునరావాసం కల్పించడం జరుగుతున్నది. వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి పునరావాసం మరియు ఇతర బాగోగులను చూసుకుంటూ, వారికి అండగా ఉండటం జరుగుతున్నది. అజ్ఞాతంలో ఉన్న నాయకత్వం స్థాయిలోని మావోయిస్టు క్యాడర్ లలో చాలా మంది వృద్ధాప్య మరియు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లుగా తెలుస్తున్నది. మావోయిస్టులను జనజీవన స్రవంతిలో కలవమంటూ విజ్ఞప్తి చేస్తూ వివిధ పద్ధతులు మరియు మాధ్యమాల ద్వారా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు సమాచారం అందించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు, వారి కుటుంబ సభ్యులు, బంధు, మిత్రులకు తెలంగాణ పోలీసు శాఖ చేస్తున్న విజ్ఞప్తి అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు బయటికి వచ్చి, జనజీవన స్రవంతిలో కలవడానికి ముందుకు వస్తే, వారు ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ, వారు క్షేమంగా బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలవడానికి కావాల్సిన తగు ఏర్పాట్లు చేయడంతో పాటుగా, సరెండర్ పాలసీలో భాగంగా తక్షణమే వారికి పునరావాసాన్నీ తెలంగాణ పోలీస్ శాఖ కల్పిస్తుంది.

# పరిశోధకులకు ప్రభుత్వాలు ఆర్థిక చేయూతనివ్వాలి

**ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ వి.శోభ**

**హన్మకొండ జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వపాలన మరియు మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాలుగో రోజు జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్.వి.శోభ మాట్లాడుతూ



భారతదేశంలో సామాజిక శాస్త్ర పరిశోధనలో సమస్యలు సవాళ్లు అనే అంశంపై మాట్లాడుతూ ప్రాచీన కాలంలో భారత దేశంలో నలంద, తక్షశిల లాంటి విశ్వవిద్యాలయాలలో నాటి నుంచి సామాజిక శాస్త్ర పరిశోధనలు జరుగుతున్నాయని పరిశోధకులు సామాజిక రుగ్మతలపై సామాజిక సమస్యలపై పరిశోధన చేసి పరిష్కార మార్గాలను చూపాలని దాని కనుగుణంగా ప్రభుత్వాలు పరిశోధకులకు ఆర్థిక చేయూతను అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరో ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్. పింగళి. నరసింహారావు %-%సామాజిక శాస్త్ర పరిశోధన వెనుకబాటుకు గల కారణాలు - సమకాలిక అధ్యయనం%-%అనే



అంశంపై మాట్లాడుతూ పరిశోధకులు నిబద్ధతతో పనిచేయాలని నిరంతరం మార్పుకు లోను అవుతున్న మానవ ప్రవృత్తిని అధ్యయనం చేయడం ప్రకృతి,భౌతిక శాస్త్రాల కంటే కూడా చాలా కష్టతరమైనదని అందుకుగాను పరిశోధకుడు నిరంతరం క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది అని దానికి ప్రభుత్వాలు కూడా తగు ఆర్థిక సహకారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా. ఆకుతోట శ్రీనివాసులు, డా. చీకటి శ్రీను, డా.బుర్రి ఉమాశంకర్, డా.బండి శ్రీనివాస్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి మొగుడికి చెక్!

**అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడని హత్య**
**హత్య కేసును చేదించిన షాద్ నగర్ పోలీసులు**
**ప్రియుడుతో కలిసి భర్తను హతమార్చి డ్రామా**
**షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్ సిహెచ్ రంగస్వామి**
**ఇద్దరు అరెస్ట్ - ఆటో, వేట కొడవలి సీజ్**
**రిమాండ్‌కు తరలింపు**



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తమ అక్రమ సంబంధానికి అడ్డు తగులుతున్నాడని సొంత భర్తనే ప్రియుడితో కలిసి దారుణంగా హత్య చేసిన సంఘటన సంచలనం రేకెత్తించింది. భర్తను హతమార్చి చివరకు తానే పోలీసులకు కనిపించడం లేదని ఫిర్యాదు చేసి పోలీసులకు సైతం ట్విస్ట్ ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎన్ సిహెచ్ రంగస్వామి తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.

**భర్తను హత్య చేసి పోలీసులకు ఫిర్యాదు..**

ఫరూక్ నగర్ మండలం చిన్న చిల్కమర్రి గ్రామానికి చెందిన ముద్దునోళ్ల ఎరుకలి మౌనిక తన భర్త ఎరుకలి యాదయ్య (32) గత ఫిబ్రవరి 19వ తేదీన కనిపించకుండా పోయాడని షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో మౌనిక ఫిర్యాదు చేసింది. పట్టణ విజయ్ కుమార్ ఎఫ్ఐఆర్ నెంబర్ 205/ 2025 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**అక్రమ సంబంధం నేపథ్యంలో..**

కేసు నమోదు చేసుకున్న పోలీసులు శంషాబాద్ అడిషనల్ డీసీపీ రామ్ కుమార్, స్థానిక ఏసిపి సిహెచ్ రంగస్వామి ఆధ్వర్యంలో పట్టణ సీఐ విజయ్ కుమార్ ఎస్సైసుశీల, హెడ్ కానిస్టేబుల్ విజయభాస్కర్, సిబ్బంది సువర్ణ నరేందర్ రాజేష్ కరుణాకర్ ల బృందం ఈ కేసులో విచారణ మొదలుపెట్టినట్లు ఎసిపి రంగస్వామి తెలిపారు. అయితే ఈ కేసులో ఎరుకలి మౌనికకు ఫరూక్ నగర్ మండలం కందివనం గ్రామానికి చెందిన ఎరుకలి అశోక్ (ఆటో డ్రైవర్) తో అక్రమ సంబంధం సాగుతోంది. 8 సంవత్సరాల క్రితం ఎరుకలి మౌనికతో యాదయ్యకు వివాహం జరిగింది. మృతుడికి ఇద్దరు పిల్లలు. మృతుడు కూలి పని చేసుకుంటూ వచ్చిన డబ్బులతో మందు తాగుతూ ఇంటి అవసరాలకు డబ్బులు ఇవ్వకుండా సంసారం విషయంలో ఎరుకలి మౌనికకు తరచు గొడవ జరిగేది. చిలకమర్రి గ్రామం పక్కన గల రాఘువేంద్ర పత్తి కంపెనీలో పనికి వెళ్తున్న మౌనికకు అదే కంపెనీలో ఆటో డ్రైవర్ గా పని చేసే ఎరుకలి అశోక్ తో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త అక్రమ సంబంధానికి దారితీసిందని ఏసీపి తెలిపారు. మౌనిక భర్త యాదయ్య తరచూ కొడుతున్నాడన్న సమాచారంతో అశోక్, మౌనికలు కలిసి తమ అక్రమ సంబంధానికి అడ్డు లేకుండా చేయాలని ఉద్దేశంతో ఫిబ్రవరి 18వ తేదీన సాయంత్రం ఏడు గంటల సమయంలో అశోక్ మృతుడు యాదయ్యను తన బాబాయి యొక్క ఊరు రామంజపూర్ లో విందు ఉందని వెంట తీసుకువెళ్లాడు. యాదయ్య మౌనికలను ఆటోలో తీసుకెళ్లిన అశోక్ రాత్రి 11 గంటల సమయంలో గూడూరు గ్రామం పెద్దగట్టు తాండ దాటిన తర్వాత రోడ్డు పక్కన ఆటో నిలిపి నిర్మానుష ప్రదేశానికి తీసుకువెళ్లి బాగా మద్యం తాగించారు. బాగా మద్యం తాగిన యాదయ్య నిద్రల్లోకి జారుకోగానే ఒక వేట కొడవలితో మృతుడి గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. అంతేకాకుండా తమ వెంట తెచ్చుకున్న పెట్రోల్ ను అతనిపై పోసి శవాన్ని కాల్చినట్లు ఎసిపి రంగస్వామి తెలిపారు.

**దొరికారు ఇలా..**

నేరం జరిగాక ఇరుకలి మౌనిక అశోక్ లు పట్టణంలోని అయ్యప్ప కాలనీలో ఓ ఇల్లు అద్దెకు తీసుకొని సహజీవనం చేస్తున్నారనీ ఎసిపి పేర్కొన్నారు. వీరిపై అనుమానం వచ్చిన పోలీసులు దర్యాప్తులో భాగంగా ఏప్రిల్ 23వ తేదీన ఇరువురిని షాద్ నగర్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి విచారించారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు తడబడి ఉన్న వాస్తవ విషయాలను ఒప్పుకున్నారు అని ఏసిపి తెలిపారు. ఈ సందర్భంగా ఎక్కడ హత్య చేసి శవాన్ని పాతిపెట్టారు అక్కడికి నేరస్తులను తీసుకువెళ్లి వాస్తవాలు తెలుసుకున్నట్లు ఏసీపి తెలిపారు. అప్పటికే శవం పూర్తిగా ఎముకల గూడుగా మిగిలిందని సదరు ఎముకలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఒక ఆటో, వేట కొడవలి హత్యకు ఉపయోగించిన వస్తువులను సీజ్ చేసినట్లు ఏసీపి రంగస్వామి తెలిపారు. అక్రమ సంబంధం నేపథ్యంలోనే ఎరుకలి యాదయ్యను దారుణంగా హతమార్చి చంపారని, నిందితులు నేరం ఒప్పుకోవడంతో వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు రంగస్వామి తెలిపారు. ఈ కేసులో చాకచకంగా పనిచేసిన సీఐ విజయ్ కుమార్, ఎస్సై సుశీల, హెడ్ కానిస్టేబుల్ విజయభాస్కర్ సిబ్బంది సువర్ణ నరేందర్ రాజేష్ కరుణాకర్ లకు తగిన రివార్డులను ఇప్పించేందుకు పై అధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఎస్ఐ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్న సాయి బాబా గుడి యాజమాన్యంపై చర్యలు చేపట్టండి

**స్థానిక ప్రజలు వినతి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



ప్రభుత్వ భూమి ఆక్రమిస్తున్న 30వ డివిజన్ లోని ఏషియన్ శ్రీదేవీ మాల్ సాయి బాబా గుడి యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్ 1066 సర్వే నె%శీ%బర్ గల ప్రభుత్వ భూమి అనాదిగా కాలం నుండిగుడి అభివృద్ధి పెరుతో ఏకరం భూమిని ఆక్రమణకు గురి చేస్తున్నారని అనేకసార్లు అధికారులకు వినతిపత్రం అందజేశాము. అయినా ఈ ఆక్రమణ ఆగడం లేదని, అలాగే చిన్నగా ఉన్నాగుడి స్థలాన్ని ఫంక్షన్ హాల్ ఇతర అభి వృద్ధి పేరుతో కోట్లాది రూపాయల చందాల పేరుతో భక్తుల దగ్గర ప్రతీ పండుగ సందర్భంగా డబ్బుల వసూలు చేస్తూ అభివృద్ధి అనె సాకుతో వ్యక్తిగత అభివృద్ధి చెందుతూ అవినీతి, ఆక్రమణకు ప్రహరీ గోడ పెరుతూ అవకాశాలు దక్కించుకుంటూ గుడి సొమ్మను దుర్వినియోగం చేస్తున్నారని స్థానికులు తమ ఆవేదనవేక్తం చేశారు. ఇప్పటికైనా ఈ యొక్క భూ ఆక్రమణచేస్తున్నా వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ ఆక్రమణ స్థలాన్ని పరిశీలించినవారు స్థానిక ప్రజలు పెద్ద మనుషులు ఎర్ర చెంద్రమౌళి, కొయ్యడ కృష్ణ, మంద సంపత్, సౌరమ్ రఘు, దరిగి రమేష్, యక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీ ఎన్ జీ ఓస్ ఆధ్వర్యంలో ఉగ్రదాడి అమరులకు కొవ్వొత్తులతో నివాళి




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

టీ ఎన్ జీ ఓస్ యూనియన్ అధ్యక్షులు జిల్లా జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం సమీపం లోని బైసారన్ లోయలో పర్యాటకుల పై జరిగిన ఉగ్రదాడినీ ఖండిస్తూ ఉద్యోగులు పెద్ద ఎత్తున కలెక్టరేట్ నుండి కీర్తి స్తూపం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి కొవ్వొత్తులతో అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది సిగ్గుమాలిన చర్యగా యావత్తు సమాజం భావిస్తుందన్నారు. అమాయక ప్రజల మృతికి కారణమైన వారిని వదిలిపెట్టరాదని, పర్యాటకుల ప్రాణాలను తీయడం దారుణమని దోషులను వెంటనే పట్టుకొని కటినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు ఉద్యోగులు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్ ,కోశాధికారి పనికల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర నేతలు రాము నాయక్,మొయిజ్, లక్ష్మీప్రసాద్, జిల్లా నేతలు రాజమౌళి, సురేష్ ,రాజేష్ ఖన్నా ,భగవాన్ రెడ్డి,గౌతం,పృధ్వి, ప్రణయ్,అశోక్, రాజీవ్, నిఖిల్,పైడి రాజు,శ్రీనివాస్, అజీమ్,గ్రేస్, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## జెన్పాక్ట్ సంస్థలో నియమితులైన పింగిళి కళాశాల విద్యార్థినులను అభినందించిన హనుమకొండ కలెక్టర్ పి. ప్రావిణ్య ఐఏఎస్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో కామర్స్, వ్యాపార నిర్వహణ శాస్త్ర విభాగం, తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రముఖ కార్పోరేట్ సంస్థ జెన్ ప్యాక్ లో ఇటీవల నియమితులైన 18 మంది విద్యార్థులకు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పి. ప్రావీణ్య ఐఏఎస్ అభినందనందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి ఒక ప్రకటన లో తెలియజేసినాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ ఏ సారంగపాణి, టీఎస్ కేసి కోఆర్డినేటర్ పిడి సుజాత, నియమితులైన విద్యార్థులతో కలసి హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ అయినా పి. ప్రావీణ్య ఐఏఎస్ ను నిన్న సాయంత్రం మర్యాద పూర్వకంగా కలసారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కలెక్టర్ పి ప్రావిణ్య ఐఏఎస్ మాట్లాడుతూ ఈ నియామక ప్రక్రియ నిరంతరం కొనసాగాలని పింగిళి కళాశాల డిగ్రీ విద్యార్థినిలు మిగతా విద్యార్థినులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని సూచిస్తు,ఈ నియామకాలు పింగిళి కళాశాల యొక్క పేరు ప్రతిష్టతలను, మీ తల్లిదండ్రుల పేర్లను పెంచే విదంగా ఉందని తెలిపినారు.నియామకం పొందిన స్టూడెంట్స్ అభినంచారు. సెలక్షన్ పొందిన విధానం, ట్రైనింగ్ వివరాలు, వర్క్ నేచర్, పనివేళలను, జీతభత్యాలను అడిగి తెలుసు కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వి సుమలత, డాక్టర్ పి సురేష్ మరియు మొహమ్మద్ రఫీ, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ రజతోత్సవ సభ వేదికను పరిశీలించిన సీపీ సన్ ప్రీత్ సింగ్





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ఈ నెల 27న ఎల్కతుర్తి నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభ వేదికను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సభా ప్రాంగాణంతో పాటు పార్కింగ్ స్థలాలు, సభకు తరలి వచ్చే మార్గాలను బీఆర్ఎస్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. సీపీ వెంట డీసీపీ అంకిత్ కుమార్ పోలీస్ అధికారులు ఉన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత కల్వకుంట్ల

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం పచేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. ఆమె వెంట మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ వరంగల్ పశ్చిమ నియోజక వర్గం శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్, దాస్యం విజయ భాస్కర్ తదితరులు ఉన్నారు.



# డాక్టరేట్ పొందిన ఎండి యాకుబ్ పాషా

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



కాకతీయ విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర విభాగ పరిశోధకుడు యాకుబ్ పాషా ఎండి. కి విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ యాకుబ్ పాషా ఎండి. ఏ స్టడీ ఆన్ రిలయబిలిటీ ఆఫ్ షాఫ్ట్స్ ఇన్ మిషన్స్ (ఏ స్టడీ అఫ్ రిలయబిలిటీ అఫ్ షాఫ్ట్స్ ఇన్ మెషిన్స్), అనే అంశం పై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య టి. సుమాతి ఉమా మహేశ్వరి పర్యవేక్షణలో పూర్తీ చేసారు. కాట్రపల్లి గ్రామం, రాయపర్తి మండలం, వరంగల్ కు చెందినా డాక్టర్ యాకుబ్ పాషా ఎం.డి ప్రస్తుతం, హనంకొండ లోని న్యూ సైన్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో గణిత విభాగాధిపతిగా పనిచేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ యాకుబ్ పాషా ఎండి ని అబినందించారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన జిల్లాలోని పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం అభినందనలు తెలియజేశారు. హసన్ పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల, హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వడ్డేపల్లిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ధర్మసాగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించగా జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి జిల్లాకు మంచి పేరును తీసుకువచ్చారని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు రానున్న రోజుల్లోనూ ఇదేవిధంగా రాష్ట్రస్థాయి ఫలితాల్లో జిల్లా పేరును ముందు నిలపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, ఆయా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# సామాజిక రుగ్మతలు, సమస్యలపై పరిశోధన చేసి పరిష్కార మార్గాలను చూపాలి

**కేయూ ప్రభుత్వ పాలన విభాగ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్. వి.శోభ**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వపాలన, మానవ వనరుల విభాగం విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "వారం రోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం" నాలుగో రోజున విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్. వి.శోభ పరిశోధకులను ఉద్దేశించి 'భారతదేశంలో సామాజిక శాస్త్ర పరిశోధనలో సమస్యలు సవాళ్ళు%-% అనే అంశంపై మాట్లాడుతూ ప్రాచీన కాలంలో నుంచే భారత దేశంలో నలంద, తక్షశిల లాంటి విశ్వవిద్యాలయాలలో నాటి సామాజిక అంశాల పై పరిశోధనలు జరిపాయి అన్నారు, పరిశోధకులు సామాజిక రుగ్మతల, సామాజిక సమస్యల పై పరిశోధన చేసి పరిష్కార మార్గాలను చూపాలని, దాని కనుగుణంగా ప్రభుత్వాలు పరిశోధకులకు ఆర్థిక చేయూతను అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరో ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్. పింగళి. నరసింహారావు %-%సామాజిక శాస్త్ర పరిశోధన వెనుకబాటుకు గల కారణాలు - సమకాలిక అధ్యయనం%-%అనే అంశంపై మాట్లాడుతూ పరిశోధకులు నిబద్ధతతో పనిచేయాలని నిరంతరం మార్పుకు లోను అవుతున్న మానవ ప్రవృత్తిని అధ్యయనం చేయడం ప్రకృతి,భౌతిక శాస్త్రాల కంటే కూడా చాలా కష్టతరమైనదని అందుకుగాను పరిశోధకుడు నిరంతరం క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది అని దానికి ప్రభుత్వాలు కూడా తగు ఆర్థిక సహకారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా. ఆకుతోట శ్రీనివాసులు, డా. చీకటి శ్రీను,డా.బుర్రి ఉమాశంకర్, డా.బండి శ్రీనివాస్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశాలపై తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దు

**మెరిట్ విద్యార్థులకు న్యాయం జరుగుతుంది**
**డాక్టర్ అలుగు వర్షిణి**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

ఐదో తరగతిలో గురుకుల విద్యాలయాల్లో చేరనున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళనకు లోనుకావాల్సిన అవసరం లేదని, సాంఘిక సంక్షేమ గురుకులాల రాష్ట్ర కార్యదర్శి మరియు ఐదో తరగతి ప్రవేశ పరీక్ష రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ అలుగు వర్షిణి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్షలో మెరిట్ సాధించిన విద్యార్థులకు, ఖాళీలను బట్టి పారదర్శకంగా అడ్మిషన్లు కల్పించడం జరుగుతున్నదని ఆమె పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు సంబంధించిన సమాచారం వారి తల్లిదండ్రుల చరవాణిలకు, సంబంధిత పాఠశాల ప్రిన్సిపల్కు సందేశంగా పంపబడుతుంది. వెబ్సైట్లో పొందుపరిచిన జాబితానే అధికారిక మెరిట్ లిస్టుగా పరిగణించాలన్నారు. దశలవారీగా ఫేస్ 1, ఫేస్ 2 ప్రక్రియల ద్వారా ఖాళీలను భర్తీ చేస్తున్నామని వివరించారు. మెరిట్లో ఉన్న విద్యార్థులకు వారి జిల్లాలో ఖాళీలు లేనప్పుడు ఇతర జిల్లాలలో ఉన్న ఖాళీలలో నింపడం జరుగుతుంది. ఆ విద్యార్థి ఎంచుకున్న జిల్లా, జోన్లో సీట్లు అందుబాటులో లేనిపక్షంలో, వారికి కేటాయించిన పాఠశాలలో అడ్మిట్ అయితే, ఇంట్రా బదిలీల ద్వారా మెరిట్ ఆధారంగా కోరిన పాఠశాలలో చేరే అవకాశం స్లైడింగ్ విధానం ద్వారా కల్పించబడుతుందని కూడా తెలియజేశారు. మెరిట్ విద్యార్థులకు న్యాయం జరగాలన్నదే మా ముఖ్య ఉద్దేశ్యం. వారిని అవగాహన లేకుండా నష్టపోకుండా చూడటమే సంస్థ ధ్యేయం అని డాక్టర్ వర్షిణి స్పష్టం చేశారు. నేటి వరకు భద్రాద్రి జోన్ లో సెలెక్ట్ అయిన విద్యార్థులలో 88% విద్యార్థులు సంబంధిత సర్టిఫికెట్ లతో రిపోర్ట్ చేసి అడ్మిషన్లు పొందియున్నారు. మొదటి ఫేస్ లో ఏదైనా అనివార్య కారణాలవల్ల అడ్మిట్ కానీ వారికీ మరియు రెండవ ఫేస్ లలో అడ్మిషన్లకు గడువు తేదీ 25-4-25 వరకు ఇవ్వటం జరిగింది. కావున తల్లిదండ్రులు గమనించాలని కే స్వరూప జోనల్ ఆఫీసర్ టి జిఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ భద్రాద్రి జోన్ -4 ఒక ప్రకటనలో తెలిపారు.

# పెంబర్తి గ్రామ శివారులో ప్లాస్టిక్ కంపెనీలో అగ్ని ప్రమాదం

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**







హసన్ పర్తి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఎర్రగట్టు గుట్ట నుండి పరకాల వెళ్లే దారి సమీపంలో పెంబర్తి గ్రామ శివారులో మూతబడిన ప్లాస్టిక్ కంపెనీలో ప్రమాదావశత్తు అగ్ని ప్రమాదం సంబవించింది. స్థానికుల సమాచారం మేరకు ప్లాస్టిక్ కంపెనీ గత కొన్ని సంవత్సలుగా మూత బడి ఉందని అందులో ఉన్నటువంటి చెట్ల ఆకులు అంటుకుని పెద్ద ఎత్తున పొగ వ్యాపిస్తుండగా స్థానికులు పోలీసు వారికీ సమాచారం మేరకు ఫైర్ సిబ్బందితో అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీయనుకోచ్చారు. ఈ మంటలార్పిడంలో హసన్ పర్తి ఇన్స్పెక్టర్ చేరలు ఆదేశానుసారం ఎస్ఐ రవి తన సిబ్బంది కానిస్టేబుళ్లు సురేష్, వెంకటేశ్వర్లలతో స్థానిక ప్రజలు చక్కచక్యంగా మంటలను అదుపుచేసారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**
**కమలాపూర్ మండల కేంద్రంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్, సంబంధిత తదితరులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**




భూభారతి చట్టం ద్వారా వివిధ రకాల భూ సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాలులో భూభారతి చట్టం - రైతుల చుట్టం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అవగాహన సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరూ తమ తమ గ్రామాల్లోని రైతులు ప్రజలకు చట్టంలోని అంశాలను తెలియజేయాలన్నారు. చాలావరకు పొజిషన్, విస్తీర్ణం, ఇలాంటి భూ సమస్యలను పరిష్కరించుకునేం దుకు సర్వే స్కెచ్ అంశం కొత్త చట్టంలో ఉందన్నారు. భూ సమస్యలు, రికార్డుల్లో తప్పులను తహసిల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిల్లో సవరించుకునే అవకాశాన్ని భూభారతి చట్టం కల్పించిందన్నారు. సాదా బైనామా దరఖాస్తులపై ఆర్డిఓ విచారించి, పంచనామా చేసిన అనంతరం పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. విరాసత్ అనేది 30 రోజుల్లో తహసిల్దార్ చేయాలని చట్టంలో ఉందన్నారు. భూములకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తహసిల్దార్ ఇచ్చిన ఆర్డర్ పై ఆర్డీఓ, కలెక్టర్, సిసిఎల్ఏ స్థాయిల్లో తమ అభ్యంతరాలను తెలియజేయవచ్చునని పేర్కొన్నారు. పది రోజుల్లో ప్రారంభం కానున్న భూభారతి చట్టం ఆన్లైన్ పోర్టల్ లో తమ భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. వచ్చిన దరఖాస్తులను విచారించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ముందుగా భూభారతి చట్టానికి సంబంధించిన మార్గదర్శకాలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. చట్టంలోని మార్గదర్శకాలను ఆర్డీవో రాథోడ్ రమేష్ రైతులు ప్రజలకు చదివి వినిపించారు. భూభారతి చట్టంలోని అంశాలను ముద్రించిన కరపత్రాలను రైతులు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా తమ భూ సమస్యలను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు కలెక్టర్,అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఝాన్సీ , తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో బాబు, పీఏ సీఎస్ ఛైర్మన్ సంపత్ రావు, పలువురు అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్‌కై యూజీసీతో సంప్రదింపులు చేస్తాం






**బిజెపి మాజీ ఎమ్మెల్యే మూర్తినేని ధర్మారావు సంఘీభావం ప్రకటించిన సిపిఎం జిల్లా కార్యదర్శి, ఎమ్మార్పీఎస్ నేతలు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గత ఆరు రోజులుగా రాష్ట్రంలో 12 యూనివర్సిటీలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ తో చేస్తున్న సమ్మెకు నేడు మాజీ ఎమ్మెల్యే మూర్తినేని ధర్మారావు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద కుమార్ సిపిఎం జిల్లా కార్యదర్శి సూరం ప్రభాకర్ రెడ్డిలు విచ్చేసి తమ సంఘీభావాన్ని మద్దతును తెలియజేశారు. నేడు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు సెకండ్ గేటు వద్దకి డబ్బు చప్పులతో నిర్వహించిన ర్యాలీని బిజెపి మాజీ ఎమ్మెల్యే మూర్తినేని ధర్మారావు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల్లో మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగానే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ను రెగ్యులరైజ్ చేసేటటువంటి ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు ఏర్పడిన వాటిని పరిష్కరించే దిశగా యూజీసీతో మాట్లాడతామని, కాంగ్రెస్ ప్రభుత్వము యూనివర్సిటీలను సజీవంగా నిలబెట్టడానికి కాంట్రాక్ట అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులర్ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేయడం జరిగింది. అంతేగాకుండా ఉన్నతమైన యూనివర్సిటీలను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న పార్టీపై ఉంటుందని గత కొన్ని నెలలుగా యూనివర్సిటీలలో సంక్షోభం తలెత్తితే కనీసం తెలిసి మాట్లాడలేని పరిస్థితులు దాపరించాయని వారు ప్రశ్నించారు. తదనంతరం కాంట్రాక్ట్ అధ్యాపకులు సెకండ్ గేట్ ఎదురుగా మానవహారం నిర్వహించి ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించాల్సిందిగా పెద్ద పెట్టనా నినాదాలు చేయడం జరిగింది. అనంతరం ర్యాలీ రెండవ గేటు నుండి యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ మీదుగా సమ్మె శిబిరం వరకు కొనసాగింది. అనంతరం ఆరవ రోజు సమ్మెను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి సూరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీలలో పాఠాలు బోధించే అధ్యాపకులు అభద్రత భావంతో రోడ్ల మీదకు వచ్చే ఉద్యమాలు చేస్తుంటే ప్రభుత్వాలు తమకు పట్టలేనట్లుగా ఉంటున్నాయని, ఉద్యమాలే అంతిమ విజయాలు సాధిస్తాయని, ఈ సమ్మె కు మద్దతుగా అన్ని రాజకీయ పార్టీలను భాగస్వాములను చేస్తూ కొత్త కొత్త ఆందోళన రూపాల ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని, అప్పుడు మాత్రమే ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరిస్తుంది అన్నారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుల పుట్ట రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బిర్రు మహేందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్, డివైఎఫ్ఐ కార్యదర్శి దొగ్గేలా తిరుపతి తమ సంఘీభావాన్ని వ్యక్త చేయడం జరిగింది. అంతేకాకుండా వివిధ విభాగాల విద్యార్థిని విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థి సంఘాల బాధ్యులు కూడా మద్దతును తెలియజేశారు. అనంతరం వంటావార్పు కార్యక్రమాన్ని కూడా కాంట్రాక్ట అధ్యాపకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. పీ కరుణాకర్ రావు, డా. సంకినేని వెంకన్న, డా. అంజన రావు, డా. ఆశీర్వాదం, డా. శ్రీధర్ కుమార్ లొద్, డా. సాదు రాజేష్, డా. మాదాసి కనకయ్య డా. జూల సత్య, డా. ఆరూరి సూర్యం, డా. సూర్యనారాయణ, డా. చంద్రశేఖర్, డా. నాగయ్య, డా. రఘు వర్ధన్ రెడ్డి, డా. మధుకర్, డా. శ్రీనువాష్, సిద్ధార్థ, డా. ప్రణీత డా. శ్రీదేవి, డా. శ్రీలత,డా. కవిత, డా. సరిత,డా. స్వప్న, డా. కల్పన,డా. వాణిశ్రీ, శ్రీజ, దీప్తి డా. పరినఫాతిమా, డా. రేఖ, డా. సునీత , డా. గడ్డం కృష్ణ, డా. సుచరిత పాల్, తూర్పటి వెంకటేష్, కిషన్, డా. సతీష్ కుమార్,డా. బ్రహ్మం, డా. ప్రసాద్,డా. సాయిచరణ్, డా. స్వామి, డా. రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద నిరోధక చర్యలకు పూర్తి మద్దతు

**పహల్గామ్ దాడి హేయమైన చర్య**
**అఖిలపక్ష సమావేశం తీవ్రంగా ఖండన**
**భవిష్యత్‌లో మళ్లీ దాడులు జరక్కుండా చర్యలు**
**విపక్షాల సూచనకు ప్రభుత్వం అంగీకారం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్24(జై భీమ్ న్యూస్):**

ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటామని అఖిలపక్ష నేతలకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం వివరాలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. జమ్మూకశ్మీర్ ఆర్థిక వ్యవస్థ పుంజుకుని, పర్యాటకం వృద్ధి చెందుతున్న సమయంలో స్థానిక పరిస్థితులను ప్రభావితం చేసే లక్ష్యంతోనే పహల్గాం ఉగ్రదాడి జరిగింది. ఈ ఘటన, తదనంతరం తీసుకున్న చర్యలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అఖిలపక్ష నేతలకు వివరించారు. ఉగ్రదాడికి దారితీసిన లోపాలు, అవి పునరావృతం కాకుండా తీసుకుంటున్న చర్యల గురించి ఇంటెలిజెన్స్ బ్యూరో, కేంద్ర హోంశాఖ అధికారులు వివరించారు. ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం వెన్నంటే ఉన్నట్లు అన్ని పార్టీల నేతలు చెప్పారని కిరణ్ రిజిజు తెలిపారు. పార్లమెంట్ సముదాయంలోని భవనంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ కీలక భేటీ నిర్వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నేతలందరూ నిలబడి రెండు నిమిషాల పాటు- మౌనం పాటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు జైశంకర్, నిర్మలా సీతారామన్, కిరణ్ రిజుజు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సహా ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. పహల్గాం ఉగ్రదాడిని అందరం ముక్తకంఠంతో ఖండించాం. కేంద్రం తీసుకునే ఏ చర్యకై-నా పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చినట్లు రాహుల్ గాంధీ తెలిపారు. కశ్మీర్‌లో శాంతియుత పరిస్థితుల కోసం కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని మల్లికార్జున ఖర్గే అన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో ప్రభుత్వం వెన్నంటే ఉన్నాం. ప్రధాని మోదీ వీలైనంత త్వరగా అన్ని పార్టీల అధ్యక్షులతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశామని టిఎంసి నేత సుదీప్ బందోపాధ్యాయ అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో అమాయక పౌరులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్ని పార్టీల నేతలు ముక్తకంఠంతో ఖండించారు. ఈ ఘటన నేపథ్యంలో దేశ రాజకీయ వర్గాలన్నీ భద్రతా అంశంపై ఒక్కటై చర్చలకు సిద్ధమయ్యాయి. భవిష్యత్తులో ఇటు-వంటి దాడులు మరలా జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా ఉగ్రదాడి జరిగిన తీరును వివరాయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ చర్యలను సమావేశంలో పాల్గొన్న నేతలకు తెలిపారు. దేశ భద్రత విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకటిగా ఉండాలని సమావేశం సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ సమావేశం దాదాపు రెండు గంటలు జరిగింది. ఈ సమావేశంలో ఉగ్రదాడులను అఖిలపక్ష పార్టీలు ఖండించాయి.




# బంగ్లాకు జింబాబ్వే ఝలక్

టెస్టు క్రికెట్‌లో పసికూన జింబాబ్వే జట్టు బంగ్లాదేశ్‌కు ఝలక్ ఇచ్చింది. తొలిటెస్ట్‌లో బంగ్లాదేశ్‌పై 3 వికెట్ల తేడాతో జింబాబ్వే జట్టు విజయం సాధించింది. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ అర్ధసెంచరీకి తోడు జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబ్బాని 9 వికెట్లతో రాణించాడు. 147 పరుగుల లక్ష్యాన్ని జింబాబ్వే జట్టు ఏడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. దీంతో రెండు టెస్టుల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ముజరబ్బాని 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో మొమినుల్ హక్(50), కెప్టెన్ నజ్ముల్ హుసేన్ శాంటో(40)ల పోరాటంతో బంగ్లాదేశ్ 191కే ఆలౌటయ్యింది. అనంతరం జింబాబ్వే. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్(57), సియాన్ విలియమ్స్(59) అర్ధ సెంచరీలతో చెలరేగారు. దీంతో జింబాబ్వే తొలి ఇన్నింగ్స్‌లో 273 పరుగులు కొట్టి 82 పరుగుల ఆధిక్యం సాధించింది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో బంగ్లా బ్యాటర్లు రాణించడంతో 255పరుగులకు ఆలౌటైంది. దీంతో జింబాబ్వే జట్టు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత పోను 147పరుగులు చేయాల్సి వచ్చింది. ఛేదనలో జింబాబ్వే బ్యాటర్లు అద్భుతంగా ఆడారు. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్(54), బెన్ కరాన్ (44)లు తొలి వికెట్‌కు 95 పరుగులు జోడించి పటిష్ట స్థితిలో నిలిపారు. వీళ్లిద్దరి జోరుతో విజయానికి చేరువైన జింబాబ్వేను మిరాజ్(5/50) వరుసగా వికెట్లు తీసి కష్టాల్లోకి నెట్టాడు. ఓవైపు వికెట్లు పడుతున్నావెస్లీ మధీవెరె(19 నాటౌట్), రిచర్డ్ గరవ(4 నాటౌట్)లు జట్టును విజయ తీరాలకు చేర్చారు. రెండో టెస్టు ఏప్రిల్ 28న చిట్టోగ్రామ్ వేదికగా జరగనుంది.

# ఇండియన్ హెడ్ కోచ్‌కి డెత్

## వార్నింగ్ పంపిన ఐసిస్ ఉగ్రవాదులు!



భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు 'ఐసిస్ కాశ్మీర్' నుండి హత్య బెదిరింపులు రావడం ఇటు క్రికెట్ పరంగా అటు దేశ భద్రత పరంగా కలకలం రేపింది. ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 28 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయిన ఘటన నేపథ్యంలో, గంభీర్‌కు ఈ బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. "నేను నిన్ను చంపేస్తాను" అనే వ్యాఖ్యలతో కూడిన ఈ-మెయిల్‌ను గంభీర్‌కు పంపారని ఇండియా టుడే నివేదించింది. మంగళవారం ఉగ్రదాడి జరిగిన తర్వాత బుధవారం ఉదయం గంభీర్ ఢిల్లీ పోలీసులను ఆశ్రయించి తన కుటుంబానికి పూర్తి భద్రత కల్పించాలని అధికారిక ఫిర్యాదు చేశారు. మాజీ బీజేపీ ఎంపీ అయిన గంభీర్ ప్రస్తుతం టీం ఇండియా ప్రధాన కోచ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి గంభీర్ తీవ్రంగా స్పందిస్తూ తన సోషల్ మీడియా ఖాతా ఆ (ట్విట్టర్) ద్వారా "మృతుల కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నాను అని దీనికి బాధ్యులు అయిన వారు మూల్యం చెల్లించుకుంటారు అని భారత్ ప్రతీకారం తీర్చుకుంటుంది అని వ్యాఖ్యానించారు. గంభీర్ ఇటీవలే తన కుటుంబంతో సెలవుల కోసం ఫ్రాన్స్ వెళ్లి, ఈ నెల ప్రారంభంలోనే దేశానికి తిరిగి వచ్చారు. ఐపీఎల్ 2025 జరుగుతున్న ఈ సమయంలో ప్రధాన కోచ్‌లకు విశ్రాంతి సమయం లభించే అవకాశం ఉండగా, గంభీర్ ఈ ఫేజ్‌ను వ్యక్తిగత విశ్రాంతికి ఉపయోగించుకున్నట్లు తెలుస్తోంది. గత సంవత్సరం జూలైలో టీం ఇండియా ప్రధాన కోచ్‌గా నియమితుడైన గంభీర్, మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ స్థానాన్ని భర్తీ చేశారు. కోచ్‌గా తన ప్రయాణంలో కొన్ని కఠినమైన దశలను కూడా గంభీర్ ఎదుర్కొన్నారు. శ్రీలంకతో వన్డే సిరీస్, న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌లలో భారత్ ఓటమిని చవిచూడగా, ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని కూడా గంభీర్ నాయకత్వంలో భారత్ కోల్పోయింది. డ్రెస్సింగ్ రూమ్ చర్చలు మీడియాకు లీక్ కావడం, భారత జట్టులో భిన్నాభిప్రాయాలు తెరపైకి రావడం వంటి సంఘటనలు గంభీర్‌పై విమర్శలు పెంచాయి. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయం గంభీర్‌కు మళ్లీ విశ్వాసాన్ని తీసుకొచ్చింది. టీం ఇండియా ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను ఓడించి అజేయంగా టైటిల్ గెలుచుకుంది. తొమ్మిదో నెలల వ్యవధిలో ఇది భారత్‌కు రెండో ×జజ ట్రోఫీ కావడం విశేషం. ఈ విజయంతో పాటు గంభీర్ క్రికెట్‌లో తన తిరుగులేని కృషిని చూపించగలిగారు. అయితే ఇప్పుడు వచ్చిన హత్య బెదిరింపులు ఆయనకు, భారత క్రికెట్ బోర్డుకి సవాల్‌లాంటివే. భారత క్రికెట్ ప్రధాన కోచ్‌గా ఉన్న వ్యక్తికి అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ నుంచి బెదిరింపులు రావడం, దేశ భద్రత వ్యవస్థను అప్రమత్తం చేస్తోంది. పోలీసులు ఇప్పటికే ఈ కేసును పరిశీలించేందుకు చర్యలు ప్రారంభించగా, గంభీర్ కుటుంబానికి భద్రతను పెంచారు.

# పహల్గామ్ దాడిలో పాక్ హస్తం..

## బయట పెట్టిన ఆ దేశ మాజీ క్రికెటర్

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి పై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ భయంకరమైన దాడిలో 28 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి తామే బాధ్యత వహిస్తున్నామని పాకిస్తాన్ మద్దతుగల ఎల్‌ఇటి-టిఆర్ఎఫ్ ఉగ్రవాద సంస్థ ప్రకటించుకుంది. కాగా ఈ ఉగ్రవాద దాడి వెనుక పాక్ హస్తం ఉందని ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా ఆరోపించాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేసిన కనేరియా.. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తోన్నందుకు పాకిస్తాన్ సిగ్గుపడాలన్నాడు. ఇందులో పాక్ పాత్ర లేకుంటే ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉన్నారని డానిష్ ప్రశ్నించాడు. కాగా పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత, భారతదేశం వైపు నుంచి చర్యలు ప్రారంభమయ్యాయి. దౌత్యపరంగా భారత ప్రభుత్వం పాకిస్తాన్ తో సంబంధాలను తెంచుకుంది. ఇందులో భాగంగానే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇంతలో అమెరికా, రష్యా, చైనా తదితర దేశాలు, అగ్ర నాయకులు పహల్గామ్ దాడిని ఖండించారు. ఉగ్రవాదం నిర్మూలనలో భారతదేశానికి సహకరిస్తామని ప్రకటించారు. అయితే, ఈ దురాగతాన్ని ఖండిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ఇప్పుడు దీనినే తప్పుపట్టాడు పాకిస్తాన్ మాజీ స్పిన్నర్ డానిష్ కనేరియా. పహల్గామ్ దాడిపై సందేహాలు వ్యక్తం చేసిన డానిష్ కనేరియా.. 'ఈ దాడిలో పాకిస్తాన్ హస్తం నిజంగా లేకుంటే, మన ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ ఈ విషయం గురించి ఎందుకు స్పందించడం లేదు? అలాగే భారతదేశంలో దాడి జరిగినప్పుడు పాకిస్తాన్ సైన్యాన్ని అకస్మాత్తుగా హై అలర్ట్‌లో ఉండాలని ఎందుకు చెప్పారు? ఎందుకంటే మీకు నిజం తెలుసు. మీరు ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. వారిని పెంచి పోషిస్తున్నారు. ఇందుకు మీరు సిగ్గుపడాలి' అని డానిష్ కనేరియా సోషల్ మీడియా ద్వారా పాకిస్తాన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డాడు.





# ప్లేఆఫ్స్ ముందు ప్రత్యర్థులకు మరణ శాసనమే

ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన 41వ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ఓపెనర్ రోహిత్ శర్మ అద్భుతమైన హాఫ్ సెంచరీతో మాంచి ఇన్నింగ్స్ ఆడాడు. అతను వరుసగా రెండవ మ్యాచ్‌లో అర్ధశతకం సాధించాడు. అంతకుముందు ఏప్రిల్ 20న, చెన్నై సూపర్ కింగ్స్‌పై 76 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ పలు రికార్డులు బద్దలుకొట్టాడు. ఇక ఈ సీజన్ ప్రారంభ మ్యాచ్‌లలో ఫెయిల్ అవుతూ వచ్చిన రోహిత్.. సరిగ్గా పీక్ అయ్యే టైంలో రెచ్చిపోయి మరీ అడుతుండటంతో ప్రత్యర్థుల్లో వణుకు పుట్టకతప్పదు. ఈ సీజన్‌లో రోహిత్ శర్మ వరుసగా రెండో మ్యాచ్‌లో అర్ధ సెంచరీ సాధించాడు. అంతకుముందు, అతను చెన్నై సూపర్ కింగ్స్‌పై 76 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. ఇక 2016లో కూడా ఇలాంటి తరహా ఘనత సాధించాడు. ఆ సమయంలో అతడు వరుసగా రెండు ఇన్నింగ్స్‌లలో అర్ధ సెంచరీలు సాధించాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను 46 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లతో 70 పరుగులు చేశాడు. ఇక ఈ సీజన్‌లో అతని ప్రదర్శన గురించి మాట్లాడుకుంటే, 8 మ్యాచ్‌లలో 35.33 సగటుతో 212 పరుగులు చేశాడు. ఇందులో రెండు అర్ధ సెంచరీలు ఉన్నాయి. రోహిత్ శర్మ టీ20ల్లో 12,000 పరుగులు పూర్తి చేశాడు. ఈ ఘనత సాధించడంలో తక్కువ బంతులు ఎదుర్కొని విరాట్ కోహ్లీని వెనక్కినెట్టాడు. విరాట్ కోహ్లీ 8997 బంతులు ఆడి 12000 పరుగులు పూర్తి చేశాడు. రోహిత్ శర్మ 8885 బంతులు ఆడి ఈ ఘనత సాధించాడు. అతి తక్కువ బంతుల్లో 12000 పరుగులు పూర్తి చేసిన రికార్డు కీరన్ పొలార్డ్ పేరిట ఉంది. అతను కేవలం 7992 బంతులు ఆడి 12000 పరుగులు పూర్తి చేశాడు. దీని తర్వాత క్రిస్ గేల్ 8100 బంతులు ఆడి 12000 పరుగులు చేశాడు. హేల్స్ 8191 బంతులు ఆడి ఈ ఘనత సాధించాడు. జోస్ బట్లర్ 8261 బంతులు ఆడి 12000 పరుగులు పూర్తి చేశాడు. డేవిడ్ వార్నర్ 8563 బంతులు ఆడి 12000 పరుగులు సాధించాడు. విరాట్ కోహ్లీ తర్వాత షోయబ్ మాలిక్ ఈ కోవలోకి వస్తాడు. అతను 9424 బంతులు ఆడి 12000 పరుగులు పూర్తి చేశాడు. ఈ సీజన్‌లో సిక్సర్ల పరంగా రోహిత్ శర్మ కీరన్ పొలార్డ్‌ను వెనక్కి నెట్టాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై అతను 3 సిక్సర్లు బాదాడు. దీంతో అతను ముంబై ఇండియన్స్ తరపున అత్యధికంగా 259 సిక్సర్లు కొట్టి కీరాన్ పొలార్డ్(258 సిక్సర్లు) రికార్డును బ్రేక్ చేశాడు. ఆ తర్వాత సూర్యకుమార్ 127 సిక్సర్లు, హార్దిక్ పాండ్యా 115 సిక్సర్లు, ఇషాన్ కిషన్ 106 సిక్సర్లతో ఈ లిస్టులో ఉన్నారు.

# దూసుకొస్తున్న ముంబయి



సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్ల ఆటతీరు మారలేదు. ఈ సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించ లేకపోతున్న హైదరాబాద్ బ్యాటర్లు.. ఉప్పల్ వేదికగా ముంబయి ఇండియన్స్‌తో జరిగి న లీగ్ మ్యాచ్‌లోనూ నిరాశపరి చారు. దీంతో ముంబయి చేతిలో ఏడు వికెట్ల తేడాతో చిత్తుగా ఓడారు. తొలుత ముంబయి బౌలర్లు సమిష్టిగా రాణించడంతో 143పరుగులకే పరిమితమైన సన్‌రైజర్స్ జట్టు.. ఆ లక్ష్యాన్ని కాపాడుకోలేక 15.4ఓవర్లలోనే ముంబయి చేతిలో చిత్తుగా ఓడింది. ఓపెనర్ రోహిత్ శర్మ(70), సూర్యకుమార్ యాదవ్(40నాటౌట్) ముంబయి గెలుపులో కీలకపాత్ర పోషించారు. ఈ గెలుపుతో ముంబయి జట్టు వరుసగా నాల్గో విజయాన్ని సొంతం చేసుకొని పాయింట్ల పట్టికలో మూడోస్థానానికి ఎగబాకింది. తొలుత హైదరాబాద్ జట్టు 13పరుగులకే 4వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. విధ్వంసక ఓపెనర్ ట్రావిస్ హెడ్(0)ను బౌల్ట్ డకౌట్‌గా వెనక్కి పంపాడు. ఆ తర్వాత వచ్చిన ఇషాన్ కిషన్(1) సైతం దీపక్ చాహర్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ రికెల్టన్ చేతికి చిక్కాడు. ఆ షాక్ నుంచి తేరుకునే లోపే.. అభిషేక్ శర్మ(8), నితీశ్ కుమార్ రెడ్డి(2)లు పేలవ షాట్లతో పెవిలియన్‌కు క్యూ కట్టారు. దాంతో, 14 పరుగులకే కమిన్స్ సేన నలుగురు ప్రధాన ఆటగాళ్ల వికెట్లు కోల్పోయింది. ఆ దశలో క్లాసెన్(71) అర్ధసెంచరీకి తోడు.. అభినవ్ మనోహర్(43) ఆచి తూచి ఆడారు. దీంతో సన్‌రైజర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్లు కోల్పోయి 143పరుగుల నామమాత్రపు స్కోర్‌కే పరిమితమైంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బౌల్ట్‌కు లభించింది. ఈ ఓటమితో సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే-ఆఫ్ ఆశలు సంక్లిష్టంగా మారాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem TV

# సితారే జమీన్ పర్.. ఈసారి కన్నీళ్లు కాదు



ఆమిర్ ఖాన్ కెరీర్లో ఎన్నో బ్లాక్ బస్టర్లు ఉన్నాయి. కానీ ఆయన సినిమాల్లో 'తారే జమీన్ పర్' చాలా స్పెషల్. నటుడిగా మాత్రమే కాక దర్శకుడిగానూ తనదైన ముద్ర వేసిన సినిమా అది. ఆమిర్ డైరెక్ట్ చేసిన ఏకైక చిత్రమిది. తొలి చిత్రమే అయినా.. భావోద్వేగాలను అద్భుతంగా పండించి మెప్పించాడు. ఆ సినిమా చూసి కన్నీళ్లు పెట్టని వాళ్లుండరు అంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా పతాక సన్నివేశాల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇండియన్ ఫిలిం హిస్టరీలోనే అత్యంత గొప్ప చిత్రాల్లో ఒకటిగా 'తారే జమీన్ పర్' గుర్తింపు తెచ్చుకుంది. ఆమిర్ హీరోగా పీక్స్‌లో ఉండగా ఈ సినిమా తీసి దర్శకుడిగా కూడా గొప్ప పేరు సంపాదించాడు.ఐతే ఇప్పుడు హీరోగా ఎన్నడూ లేని స్లంప్ చూస్తున్న దశలో ఆమిర్ మళ్లీ మెగా ఫోన్ పట్టాడు. 'తారే జమీన్ పర్'కు కొనసాగింపుగా 'సితారే జమీన్ పర్' తీస్తున్నాడు. ఈ సినిమా గురించి తొలిసారి ఓపెన్ అయ్యాడు ఆమిర్. 'తారే జమీన్ పర్' లాగా ఇది ఎమోషనల్ సినిమా కాదని ఆమిర్ చెప్పడం విశేషం. ఆ సినిమాలో ప్రేక్షకులను ఏడిపించామని.. ఈ సినిమాలో నవ్వించడమే ప్రధాన లక్ష్యమని ఆమిర్ తెలిపాడు. "సితారే జమీన్ పర్ చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ కథ దివ్యాంగుల నేపథ్యంలో నడుస్తుంది. 'తారే జమీన్ పర్' మిమ్మల్ని ఏడిపించింది. కానీ 'సితారే జమీన్ పర్' నవ్విస్తుంది. తొలి చిత్రంలో నేను సున్నితమైన భావాలున్న వ్యక్తిగా నటించాను. కానీ ఇందులో నా పాత్ర భిన్నంగా, పూర్తి వ్యతిరేకంగా ఉంటుంది. నా పాత్ర రాజకీయ నాయకులతో దురుసుగా ప్రవర్తిస్తుంది. కుటుంబ సభ్యులతోనూ గొడవపడి అవమానిస్తుంటుంది. ఎన్నో అంతర్గత సమస్యలతో బాధ పడే వ్యక్తి మంచివాడిగా ఎలా మారాడాన్నదే ఈ కథ" అని ఆమిర్ తెలిపాడు. ఈ ఏడాది ద్వితీయార్థంలో 'సితారే జమీన్ పర్' విడుదలవుతుంది.

## వెంకీ, నాని మల్టీస్టారర్ మిస్సయ్యిందా



పైన హెడ్డింగ్ చదవగానే అరే మిస్సయ్యామే అనే ఫీలింగ్ ఎవరికైనా కలుగుతుంది. అలాంటిదే అభిమానులు ఎదురు చూస్తున్న విక్టరీ వెంకటేష్, న్యాచురల్ స్టార్ నాని కలయిక. హిట్ 3 ది థర్డ్ కేస్ ప్రమోషన్లలో భాగంగా బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో నాని ఈ విశేషం పంచుకున్నాడు. దాని ప్రకారం ఈ కాంబినేషన్ తో దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఒక సినిమా అనుకున్నారట. కానీ అది కార్యరూపం దాల్చలేదు. ఎందుకనేది తెలియదు కానీ ఈ మధ్య మాటల మాంత్రికుడిని కలిసే సందర్భం రాలేదు కాబట్టి ఇంతకన్నా ప్రస్తుతానికి ఏం చెప్పలేనని, ఏం జరుగుతుందో తెలియదని అక్కడితో టాపిక్ ముగించాడు.అంటే కొద్దివారాల క్రితం త్రివిక్రమ్ ఇలాంటి ప్లానింగ్ లో ఉన్నాడనే లీక్ వచ్చినప్పుడు నిజమా కాదా అనే సందిగ్ధత ఫ్యాన్స్ లో ఉండిపోయింది. అయితే అది వెంకీ, నానితో కలిసి అనేది మాత్రం ఎవరూ ఊహించలేదు. అల్లు అర్జున్ 23 కోసం స్క్రిప్ట్ పనుల్లో ఉన్న త్రివిక్రమ్ దీనికన్నా ముందు బన్నీ అట్లీ సినిమా పూర్తి చేయాలి కాబట్టి ఎక్కువ సమయం దొరికే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అప్పటి దాకా వెయిట్ చేయడం కన్నా ఈలోగా ఒక ప్రాజెక్టు చేసేయొచ్చనే ఆలోచనలో ఆయన ఉన్నట్టు టాక్ వచ్చింది. నేరుగా త్రివిక్రమ్ నే అడుగుదామంటే వేరే ఈవెంట్లకు సైతం గెస్టుగా రానంత బిజీగా ఉండటంతో సాధ్యం కాలేదు. సరే ఇప్పుడు కాకపోయినా భవిష్యత్తులో ఈ కాంబో కుదిరితే బాగుంటుంది. భలే భలే మగాడివోయ్ నాని, నువ్వు నాకు నచ్చావ్ వెంకటేష్ తో కలిసి మల్లేశ్వరి మార్కు ఎంటర్ టైన్మెంట్ త్రివిక్రమ్ డైరెక్షన్లో ఇస్తే ఆ ఫన్ వేరే లెవెల్ లో ఉంటుంది. నాని ఎదురు చూస్తున్నాడు కానీ ఇప్పట్లో జరిగేలా లేదు. హిట్ 3 ది థర్డ్ కేస్ తర్వాత ప్యారడైజ్ చేయబోతున్న నాని ఆ తర్వాత సుజిత్ తో చేతులు కలుపుతాడు. కాకపోతే పవన్ కళ్యాణ్ ఓజిని పూర్తి చేసుకుని వచ్చే కండిషన్ తో. ఎలాగూ అది ఈ ఏడాదే రిలీజ్ అవుతుంది కనక రూట్ క్లియర్ గా ఉంది. ఏది ఏమైనా నాని ప్లానింగ్ చూస్తుంటే మాత్రం మిగిలినోళ్లకు ముచ్చటగా, ఈర్ష్యగా అనిపిస్తుంది.



# ఉగ్రదాడిపై సాయి పల్లవి ట్వీట్..

జమ్మూ కశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని సినీతారలు ఖండిస్తున్నారు. ఈ ఘటనలో 27 మంది చనిపోవడం ఎంతో బాధాకరమంటూ ట్వీట్స్ చేశారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ లోయలో జరిగిన రక్తపాతంపై దేశవ్యాప్తంగా ఆగ్రహజ్వలలు వ్యక్తమవుతున్నాయి. అటు ప్రపంచ దేశాలు సైతం భారత్ కు అండగా నిలబడుతున్నాయి. ఇప్పటికే ఈ ఘటనపై టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలకు చెందిన స్టార్స్ రియాక్ట్ అయ్యారు. తాజాగా న్యాచురల్ బ్యూటీ సాయి పల్లవి సైతం ఉగ్రదాడి పై స్పందిస్తూ నెట్టింట సుధీర్ఘ ట్వీట్ చేసింది. దీంతో గతంలో ఆమెకు సంబంధించిన ఓ ఇంటర్వ్యూ వీడియోనూ నెట్టింట షేర్ చేస్తూ మండిపడుతున్నారు నెటిజన్స్. ఇంతకీ అసలే జరిగిందంటే.. ఉగ్రదాడిపై సాయి పల్లవి స్పందిస్తూ.. "పహల్గాం దాడిలో జరిగిన నష్టం, కలిగిన బాధ, ఏర్పడిన భయం నాకు వ్యక్తిగతంగా జరిగినట్లు అనిపిస్తోంది. చరిత్రలో జరిగిన భయంకరమైన నేరాల గురించి తెలుసుకుని.. ఇప్పటికీ అలాంటి అమానవీయ చర్యలకు సాక్షిగా ఉండడం వల్ల.. అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ ఏమి మారలేదని అర్థమవుతుంది. ఆ జంతువుల సమూహం మిగిలి ఉన్న ఆ కొద్దిపాటి ఆశను తుడిచిపెట్టేసింది. కుటుంబంతో జ్ఞాపకాలను సృష్టించాలనుకునే మనస్తత్వం నుండి, మీ ఎమోషన్స్, మీ కుటుంబం మీ ముందే కోల్పోవడం చూడడం వరకు.. ఇది నన్ను మన మూలాన్ని ప్రశ్నించేలా చేస్తుంది. నిస్సహాయంగా, శక్తిహీనులుగా, కోల్పోయిన అమాయక జీవితాలు, వేదనకు గురైన కుటుంబాల కోసం నా హృదయపూర్వక సంతాపాన్ని , ప్రార్థనలను అందిస్తున్నాను " అంటూ ట్వీట్ చేసింది.

## పూరి సినిమా.. అతను గానీ ఒప్పుకుంటే



'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో గాడిన పడ్డట్లే పడి.. ఆ తర్వాత 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' చిత్రాలతో ఎదురు దెబ్బలు తిన్నాడు సీనియర్ డైరెక్టర్ పూరి జగన్నాథ్. మామూలుగా చివరి చిత్రం ఫలితం ఎలా ఉన్నా.. వెంటనే తర్వాతి చిత్రాన్ని మొదలుపెట్టేస్తుంటాడు పూరి. కానీ ఈసారి మాత్రం ఇబ్బంది తప్పలేదు. టాలీవుడ్ స్టార్లలో ఎవ్వరూ ఆయనతో సినిమా చేయడానికి రెడీగా లేని పరిస్థితి. నిర్మాత దొరకడమూ కష్టమైంది. ఐతే విజయ్ సేతుపతి లాంటి విలక్షణ నటుడికి కథ చెప్పి మెప్పించడంతో పూరి మళ్లీ ప్రేక్షకులతో పాటు నిర్మాతల దృష్టిని కూడా ఆకర్షించగలిగాడు. ఈ కలయికలో త్వరలోనే సినిమా సెట్స్ మీదికి వెళ్లబోతోంది. టబు, రాధికా ఆప్టే లాంటి ఆర్టిస్టులు ఈ ప్రాజెక్టులోకి రావడంతో క్రేజ్ ఇంకా పెరిగింది. మరోవైపు సినిమాలో అత్యంత కీలకమైన విలన్ పాత్ర కోసం సరైన నటుడిని ఎంచుకోవాలని చూస్తున్నాడు పూరి. అందుకోసం ఆయన ఫస్ట్ ఛాయిస్ ఫాహద్ ఫాజిల్ అట. అతడికి పూరి కథ కూడా చెప్పాడు. అతడికి నచ్చిందని సమాచారం. కానీ సౌత్ ఇండియాలో బిజీయెస్ట్ యాక్టర్లలో ఒకడైన ఫాహద్.. ఈ సినిమాకు డేట్లు సర్దుబాటు చేయడానికి ఇబ్బంది పడుతున్నాడట. ఇంతకుముందు సేతుపతి, ఫాహద్ కలిసి 'విక్రమ్'లో నటించారు. ఈ కాంబో బాగా వర్కవుట్ అయింది. అందులో సేతుపతి విలన్‌గా చేశాడు. ఫాహద్‌ది సహాయ పాత్ర. కానీ ఈసారి అతను హీరోగా నటిస్తే.. ఫాహద్ విలన్ పాత్ర చేయాల్సి ఉంది. ఈ కలయిక మరింత ఆసక్తిని రేకెత్తిస్తుందనడంలో సందేహం లేదు. ఐతే పూరి ఎవరి కోసం ఎక్కువ రోజులు ఎదురు చూసే రకం కాదు. అందుకోసం ప్రత్యామ్నాయాలు కూడా చూసి పెట్టుకున్నాడు. 'యానిమల్'తో వెలుగులోకి వచ్చి 'పుష్ప-2'లోనూ నటించిన సౌరభ్ సచ్‌దేవా పేరునూ పరిశీలిస్తున్నాడు. కానీ ఫాహద్ చేస్తే ఈ సినిమా క్రేజే వేరుగా ఉంటుంది. మరి అతను డేట్లు సర్దుబాటు చేస్తాడా లేదా అన్నదే చూడాలి.

## ఫౌజీ హీరోయిన్ మీద వివాదమెందుకు



యావత్ దేశాన్ని కుదిపేసిన పెహల్గామ్ సంఘటన తర్వాత ఊహించని కోణాల్లో వివాదాలు తలెత్తున్నాయి. తాజాగా ప్రభాస్ ఫౌజీ ద్వారా హీరోయిన్ గా పరిచయమవుతున్న ఇమాన్వి ఇస్మాయిల్ పేరు తెరమీదకు వస్తోంది. ఈమె తండ్రి మాజీ పాకిస్థాన్ మిలిటరీ అధికారి కాబట్టి శత్రుదేశం మూలాలున్న ఈ అమ్మాయిని ప్రోత్సహించకూడదనే కోణంలో పలువురు నిరసన స్వరం వినిపిస్తున్నారు. నిజానికి ఇమాన్వి పుట్టి పెరిగింది ఢిల్లీలో. అక్కడే చదువుకుని మోడలింగ్, నటన, కొరియోగ్రఫీ వగైరాలు నేర్చుకుంది. సామాజిక మాధ్యమాల్లో తనకు మిలియన్లలో ఫాలోవర్లున్నారు. దర్శకుడు హను రాఘవపూడి అవి చూసే ఎంపిక చేసుకున్నాడు.అయితే ఇమాన్వికి సంబంధించిన పక్కా ఆధారాలు అందుబాటులో లేకపోవడంతో ఎక్స్ లాంటి ప్లాట్ ఫార్మ్స్ లో ఎవరైనా ఏదైనా పోస్ట్ చేస్తే అది నిజమనుకునేంతగా వైరల్ అవుతోంది. ఆమె కుటుంబ నేపథ్యం ఒకవేళ నిజంగా పాకిస్థానే అయినా ఇక్కడ పుట్టిపెరిగింది కాబట్టి తనను కాంట్రావర్సీ కోణంలో చూడాల్సిన అవసరం లేదనేది ఒక కోణం. అదే పనిగా పక్క దేశానికి వెళ్లి అక్కడి నటీనటులను తీసుకొచ్చి ఇక్కడ ప్రోత్సహిస్తే అప్పుడు తప్పవుతుంది కానీ ఢిల్లీ అమ్మాయిని ఎంకరేజ్ చేయడంలో లోతైన శల్యపరీక్ష అవసరం లేదనేది ఇంకో వర్షన్. ఏది ఏమైనా సున్నితమైన వాతావరణంలో చిన్న విషయం సైతం పెద్దవుతోంది. అగ్రిమెంట్ టైంలో చేసుకున్న ఒప్పందం వల్ల ఇమాన్వి ఇంకా కొత్త సినిమాలేవి సంతకం చేయలేదు. ఫౌజీ రిలీజయ్యాక ఆఫర్లు వెల్లువెత్తుతాయనే అంచనాలు ఇండస్ట్రీగా బలంగా ఉన్నాయి. హను రాఘవపూడి బ్రేక్ ఇచ్చిన మెహ్రీన్, మృణాల్ ఠాకూర్, లావణ్య త్రిపాఠి లాంటి వాళ్ళు అలా కెరీర్ ఏర్పరుచుకున్న వాళ్లే. కానీ ఇమాన్వి కేసు వేరు. ఎంట్రీనే ప్రభాస్ లాంటి ప్యాన్ ఇండియా హీరోతో పడింది. బ్లాక్ బస్టర్ పడితే బాలీవుడ్ లోనూ డిమాండ్ పెరుగుతుంది. మరి ఇప్పుడీ పాక్ ముద్ర గురించి జరుగుతున్న చర్చ ఎక్కడి దాకా వెళ్తుందో చూడాలి. ఫౌజీని వచ్చే ఏడాది 2026లో విడుదల చేసేందుకు మైత్రి సంస్థ ప్లాన్ చేస్తోంది.

## కథే ప్రధాన హీరో..



త్రినాథరావు నక్కిన నిర్మాణంలో 'చౌర్య పాఠం' చిత్రం తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో ఇంద్ర రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. నిఖిల్ గొల్లమారి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఏప్రిల్ 25న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో ఇంద్ర రామ్ సినిమా విశేషాలను పంచుకున్నారు. 'నా స్వస్థలం విజయవాడ. అక్కడే చదువుకున్నాను. ఢిల్లీ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ పూర్తి చేశాను. చదువుతో పాటు జిమ్నాస్టిక్స్, డ్యాన్స్‌లో శిక్షణ తీసుకున్నాను. చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఇష్టం. త్రినాథరావు నక్కిన ఈ నిర్మాణ సంస్థను ప్రారంభిస్తున్నట్లు తెలిసి, వారిని కలిశాను. అలా ఈ ప్రయాణం మొదలైంది. ఈ సినిమాలో కథే ప్రధాన హీరో. ఇది సాధారణ చిత్రం కాదు. కథా రచయిత కార్తిక్ తండ్రి ఐజీగా పనిచేశారు. ఆయన ఒక వాస్తవ సంఘటనను ఆధారంగా చేసుకుని ఈ కథను రూపొందించారు. ఒక వీధిలో బ్యాంక్ ఉంటే, మరో వీధిలో గదిని అద్దెకు తీసుకొని, అక్కడ నుంచి టన్నెల్ తవ్వి బ్యాంక్‌లోకి చొరబడిన ఘటన జరిగింది. ఇలాంటి సినిమాకు సరిపడే రిఫరెన్స్‌లు సులభంగా దొరకవు. ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర ఈ చిత్రంలో టన్నెల్స్‌ను సష్టించడానికి చాలా శ్రద్ధ తీసుకున్నారు. నేను హీరోగా మాత్రమే కాకుండా, కీలక పాత్రలు కూడా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. విజరు సేతుపతి గారు ట్రైలర్ చూసి, ఈ సినిమాను తమిళంలో కూడా విడుదల చేయాలని సూచించారు. సెన్సార్ సభ్యులు సినిమాను ప్రశంసించడం చాలా సంతోషాన్ని ఇచ్చింది' అని చెప్పారు.

## ఓటీటీలోకి మలయాళీ సినిమా..



ఇటీవల మలయాళీ బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన చిత్రాల్లో ఎల్ 2 ఎంపురాన్ ఒకటి. పొలిటికల్ యాక్షన్ డ్రామాగా వచ్చిన ఈ చిత్రానికి హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహించారు. 2019లో విడుదలై సూపర్ హిట్ అయిన లూసిఫర్ చిత్రానికి సీక్వెల్ గా ఈ మూవీని రూపొందించారు. డ్రగ్స్, ఇంటర్నేషనల్ మాఫియా, ఫ్యామిలీ ఎమోషన్స్, రాజకీయాలు వంటి అంశాల చుట్టూ ఈ చిత్రాన్ని చిత్రీకరించారు. ఇందులో మోహన్ లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలలో నటించారు. థియేటర్లలో విడుదలైన కొన్ని రోజులకే ఈ సినిమా వివాదాల్లో చిక్కుకుంది. ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయినప్పటికీ థియేటర్లలో ఏకంగా రూ.262 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇన్నాళ్లు థియేటర్లలో విజయవంతగా అలరించిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది.మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా మలయాళంతోపాటు తెలుగు, హిందీ, కన్నడ, తమిళ భాషలలో ఈ సినిమాను విడుదల చేయగా అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. రూ.180 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కించిన ఈసినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.262 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. కేవలం దేశంలోనే రూ.121 కోట్లకు పైగా కలెక్షన్స్ వసూలు చేసింది. అయితే తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఈ చిత్రానికి అంతగా రెస్పాన్స్ రాలేదు. ప్రస్తుతం ఈ మూవీ ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ఈ సినిమా అందుబాటులోకి వచ్చేసింది. తెలుగుతోపాటు మలయాళం, తమిళం, కన్నడ, హిందీ భాషలలో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతుంది. కథ విషయానికి వస్తే.. ఐయూఎఫ్ పార్టీలో సమస్యలన్నీ సద్దుమణిగిలే చేసిన స్టీపెన్ నెడుంపల్లి (మోహన్ లాల్) అజ్ఞాతనంలోకి వెళ్తాడు. పార్టీ పగ్గాలు, అధికారం చేతికొచ్చిన తర్వాత జతిన్ రామ్ దాస్ (టొవినో థామస్) భారీగా అవినీతి చేస్తాడు. తన సోదరుడు చేస్తున్న అవినీతిని ఎదురించడానికి స్టీపెన్ మళ్లీ రంగంలోకి దిగుతాడు. దీంతో ఇద్దరు అన్నదమ్ముల మధ్య పొలిటికల్ వార్ స్టార్ట్ అవుతుంది. అది కాస్త జాతీయ స్థాయిలోకి వెళ్తుంది. అటు రాజకీయ అంశాలతోపాటు ఇంటర్నేషనల్ డ్రగ్స్ మాఫియాను టచ్ చేసి ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.